@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
మన వార్త
AP EDITION
విజయవాడ
ప్రతి అక్షరం... ప్రజల కోసం
మంగళవారం 22 సెప్టెంబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



# యూపీఐ ఛార్జీలు వద్దు

- కేంద్రానికి మొబైల్ రిటైలర్ల విజ్ఞప్తి
- యూపీఐ చెల్లింపులపై ఛార్జీల నుంచి మినహాయింపు కోరిన రిటైలర్లు
- అతి తక్కువ లాభాలతో వ్యాపారం చేస్తున్నామని ఆవేదన
- 0.4 శాతం ఎండీఆర్ విధిస్తే వ్యాపార మనుగడకే ప్రమాదమని హెచ్చరిక
- ఇప్పటికే స్మార్ట్‌ఫోన్ల ధరలు భారీగా పెరిగాయని వెల్లడి
- ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రికి లేఖ రాసిన మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్

2

# రామ మందిరంలో భారీ కుంభకోణం

- 105 సార్లు విరాళాల చోరీ
- సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిర్ధారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం
- ఈ కేసులో ఇప్పటివరకు 8 మంది అరెస్ట్
- సెప్టెంబర్ 25 నాటికి ఛార్జిషీట్ దాఖలుకు ఏర్పాట్లు
- ట్రస్టు ఉన్నత పదవుల నుంచి చంపత్ రాయ్, అనిల్ మిశ్రా తొలగింపు

2



# పర్యటనల వల్ల ఆర్థిక సంబంధాలకు రాజకీయ ఊతం

- అక్టోబర్ 20 నుంచి భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలు
- గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూశ్ గోయల్
- దసరా పండగ నుంచి అమల్లోకి భారత్-కివీస్ ఎఫ్‌టీఏ అమల్లోకి వస్తుందని వెల్లడి
- ఈ డీల్ ఇరుదేశాల ఆర్థిక భాగస్వామ్యంలో మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం

2





# ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు స్థానం లేదు

- టీచర్లపై రాడ్లు, కర్రలతో దాడి చేసినవారిపై కఠిన చర్యలు
- టీచర్లపై రౌడీషీటర్లు, గంజాయి బ్యాచులను ఉసిగొల్పడం దారుణం
- స్పోర్ట్స్ కోటా టీచర్లపై వైఎస్సార్సీపీ నేతల దాడిని ఖండించిన మంత్రి లోకేశ్
- శాప్ కార్యాలయం వద్ద రాళ్లు, కోడిగుడ్లతో అల్లర్లు

2

**అమరావతి**

ఉపాధ్యాయులపై వైఎస్సార్సీపీ శ్రేణులు దాడికి దిగడం దారుణమని విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. క్రీడలతో దేశ పతాకాన్ని రెపరెపలాడించి, ప్రతిభతో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన టీచర్లపై రాడ్లు, కర్రలతో దాడి చేయడ అనాగరికమని ధ్వజమెత్తారు. ఉపాధ్యాయులపై దాడికి - మిగతా3లో



# సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు షాక్

- పౌరసత్వం కేసులో దర్యాప్తునకు ఆదేశాలు
- పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే ఎన్నికల జాబితాలో సోనియా పేరు ఉందని ఆరోపణలు
- దీనిపై దర్యాప్తును తిరస్కరిస్తూ గతంలో మేజిస్ట్రియల్ కోర్టు ఆదేశాలు
- తాజాగా కొట్టివేస్తూ ఆదేశాలు

2

# పేద ప్రజల సంక్షేమమే లక్ష్యం

- కుప్పంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే తన లక్ష్యం
- నారావారిపల్లె జన్మను ఇస్తే.. కుప్పంరాజకీయ జీవితాన్ని ఇచ్చింది
- గడచిన రెండేళ్లలో రెట్టింపు ఉత్సాహంతో అభివృద్ధి పనులు చేస్తున్నాం
- కుప్పాన్ని ఓ మోడల్ నియోజకవర్గంగా మార్చేందుకు అవసరమైన ప్రణాళికలన్నీ చేస్తున్నాం



**చిత్తూర్**

రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలని నిరంతరం పనిచేస్తున్నామని ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే తన లక్ష్యమని అందుకోసం పనిచేస్తూనే ఉంటానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు కుప్పంలో సీఎం చంద్రబాబు సోమవారం పర్యటించి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కుప్పంలో రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆర్డీఓ, ఏఎస్పీ కార్యాలయాలకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి. రూ.3.30 కోట్ల వ్యయంతో నిర్మించిన సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్, మెటీరియల్ రికవరీ - మిగతా3లో




## డ్రోన్ల దాడికి రష్యా ప్రతీకారం.. జపోరిఝియాపై భీకర దాడులు

- రష్యాపై 1,000కి పైగా డ్రోన్లతో దాడి చేసిన ఉక్రెయిన్
- జపోరిఝియా నగరంపై ప్రతీకార దాడులు ప్రారంభించిన రష్యా
- నివాస భవనాలపై దాడులు జరుగుతున్నాయన్న జెలెన్‌స్కీ
- ఉక్రెయిన్ బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించిందన్న డొనాల్డ్ ట్రంప్
- న్యూయార్క్‌లో ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీ అయ్యే అవకాశం

2

# ఏపీ తీరం వైపు దూసుకొస్తున్న వాయుగుండం

- పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం
- ప్రస్తుతం విశాఖకు 470 కి.మీ. దూరంలో కేంద్రీకృతం
- రాబోయే 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా బలపడే సూచన
- సెప్టెంబర్ 23న రాత్రి ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరం దాటే అవకాశం



**అమరావతి**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారింది. ఇది ప్రస్తుతం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరం వైపు దూసుకొస్తోంది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) సోమవారం సాయంత్రం విడుదల చేసిన బులెటిన్ ప్రకారం, ఈ వాయుగుండం పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉంది. ప్రస్తుతం ఈ వాయుగుండం ఒడిశాలోని పూరీకి ఆగ్నేయంగా 310 కిలోమీటర్లు, గోపాల్‌పూర్‌కు తూర్పు ఆగ్నేయంగా 310 కిలోమీటర్ల - మిగతా3లో

# రాష్ట్రవ్యాప్తంగా చెరువుల ఆధునికీకరణ



- మైసమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పవన్ కల్యాణ్
- పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన
- ఫక్రుద్దీన్ పాలెంలో సుందరీకరించిన చెరువు ప్రారంభం
- పిఠాపురంలో రూ. 6 కోట్లతో 11 చెరువుల ఆధునీకరణ
- గ్రామాల్లో చెరువులను ఆహ్లాద, ఆరోగ్య కేంద్రాలుగా మార్చే ప్రణాళిక

**అమరావతి**

ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ సోమవారం సొంత నియోజకవర్గంలో పర్యటించారు. ఫక్రుద్దీన్ పాలెం గ్రామంలోని మైసమ్మ చెరువు గట్టుపై వెలసిన మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, గ్రామీణ చెరువులకు సరికొత్త రూపునిచ్చే బృహత్తర కార్యక్రమంలో భాగంగా రూ. 73 లక్షల వ్యయంతో సుందరీకరించిన మైసమ్మ చెరువును ప్రజలకు అంకితం చేశారు. గ్రామాల్లోని చెరువులను కేవలం నీటి వనరులుగా కాకుండా, ప్రజలందరికీ ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని పంచే సామాజిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ తెలిపారు. - మిగతా3లో



## మరో చైనా కారాదనే భారత్‌పై అమెరికా టార్గెట్!

- టారిఫ్‌లకు అసలు కారణం ఇదేనా?
- 1998లో పోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో భారత్‌పై అమెరికా ఆంక్షలు
- 2001 సెప్టెంబర్‌లో ఎత్తివేసిన నాటి జార్జ్ బుష్ ప్రభుత్వం

2



## లిక్కర్ స్కామ్‌ను పక్కదారి పట్టించేందుకే వైసీపీ కుట్ర

- శాప్ వద్ద రాద్ధాంతం చేసింది రౌడీషీటర్లు, వివిధ కేసుల్లో నిందితులే
- డీఎస్సీపై ఆందోళన చేసింది అభ్యర్థులు కాదు, రౌడీషీటర్లని హోంమంత్రి అనిత ఆరోపణ
- శాప్ కార్యాలయం వద్ద అల్లర్లకు పాల్పడ్డారని అనిత ఆగ్రహం
- నిరసనకారుల్లో చాలామందిపై కేసులు ఉన్నాయి
- అల్లర్లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

3లో

# పర్యటనల వల్ల ఆర్థిక సంబంధాలకు రాజకీయ ఊతం

భారత్–న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం గురించి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కీలక ప్రకటన చేశారు. ఈ ఒప్పందం అక్టోబర్ 20 నుంచి (దసరా పండుగ రోజున) అమల్లోకి రానుందని వెల్లడించారు. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే న్యూజిలాండ్‌కు ఎగుమతి చేసే భారతీయ వస్తువులపై ఎలాంటి టారిఫ్‌లు ఉండవని స్పష్టం చేశారు. 100 శాతం సుంకం వెసులుబాటు లభిస్తుందని పేర్కొన్నారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో గోయల్ ఈ విషయాన్ని ప్రకటించారు.

‘భారత్– న్యూజిలాండ్ ద్వైపాక్షిక ఆర్థిక భాగస్వామ్యంలో మరో కీలక మైలురాయిని ముందుకు తీసుకెళ్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. అదే భారత్–న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలులోకి రావడం. ఈ ఒప్పందం 2026 అక్టోబర్ 20న అంటే దసరా పండగ శుభ సందర్భంలో అమల్లోకి వస్తుంది. బలమైన, మరింత ఉన్నత లక్ష్యాలతో కూడిన ఆర్థిక భాగస్వామ్యాన్ని నిర్మించడంలో భారత్, న్యూజిలాండ్ దేశాలకు ఉన్న ఉమ్మడి నిబద్ధతను ఈ పరిణామం ప్రతిబింబిస్తుంది. చర్చల సమయంలో న్యూజిలాండ్ వాణిజ్య మంత్రి మెక్‌క్లే గొప్ప సహకారాన్ని అందించారు. అలాగే న్యాయమైన, సమానమైన, సమతుల్యమైన ఒప్పందం కోసం కృషి చేసిన భారత్, న్యూజిలాండ్ చర్చల బృందాలకు అభినందనలు’ అని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.

ఈ ఏడాది జులైలో న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ భారత్‌లో పర్యటించడం, ప్రధాని నరేంద్ర మోదీ న్యూజిలాండ్‌ను సందర్శించడం వల్ల ఇరు దేశాల ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలకు బలమైన రాజకీయ ఊతం లభించిందని



పీయూష్ గోయల్ అభిప్రాయపడ్డారు. ఈ పర్యటనలు భారత్, న్యూజిలాండ్‌ల ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయని తెలిపారు. అలాగే ఎఫ్‌టీఏని త్వరగా అమలు చేయాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పాయని పేర్కొన్నారు. వ్యూహాత్మక భాగస్వామ్యం, 2030 రోడ్‌మ్యాప్ సహా ఆర్థిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలనే భారత్, న్యూజిలాండ్‌లు ఉమ్మడి లక్ష్యంతో ఉన్నాయని అన్నారు. భారత్–న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలులోకి రావడం ద్వారా ఈ లక్ష్యాలు వాస్తవ ఆర్థిక ఫలితాలుగా మారుతాయని వివరించారు.

**ఇరుదేశాల ఎఫ్‌టీఏపై న్యూజిలాండ్ ప్రధాని హర్షం**

మరోవైపు భారత్, న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఫ్టీఏ) ఖరారైందని న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సర్ సోమవారం ప్రకటించారు. సెప్టెంబరు ప్రారంభంలో పార్లమెంట్ ఆమోదం తెలపడంతో ఈ డీల్ అక్టోబర్‌లో అమల్లోకి రానుందని స్పష్టం చేశారు. ఈ ఒప్పందం ఎగుమతిదారులకు మరిన్ని అవకాశాలను సృష్టిస్తుందని, వ్యాపార వృద్ధికి తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. అలాగే న్యూజిలాండ్‌లో మరిన్ని ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుందని, వ్యాపారులకు అధిక ఆదాయాలను అందిస్తుందని అన్నారు.

‘దాదాపు మూడేళ్ల క్రితం ఎన్నికల్లో గెలిస్తే మా మొదటి పదవీకాలంలోనే భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఫ్టీఏ) కుదుర్చుకుంటానని నేను హామీ ఇచ్చాను. నేడు ఆ ఒప్పందాన్ని ఖరారు చేశాం. ఈ డీల్ వచ్చే నెల (అక్టోబరు)లో అమల్లోకి రానుంది. ఈ ఎఫ్‌టీఏ వల్ల ఎన్ని వ్యాపారాలు వృద్ధి చెందుతాయో, అలాగే ఆ వ్యాపారాలకు, అందులో పనిచేసే వారికి, మొత్తం దేశానికి కలిగే ప్రయోజనాల గురించి ఆలోచించడం ఎంతో ఉత్సాహాన్నిస్తుంది. దీనివల్ల ఎగుమతిదారులకు మరిన్ని అవకాశాలు, వ్యాపారాలకు బలమైన వృద్ధి లభిస్తుంది’ అని క్రిస్టోఫర్ లక్సన్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్’లో పోస్ట్ పెట్టారు.

**‘కెనడాతో తదుపరి చర్చలు అక్టోబరు 5న’**

మరోవైపు, కెనడాతో సంబంధాల గురించి పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (జజ్ఞూా) కోసం చర్చలను వేగవంతం చేయడానికి భారత్, కెనడాలు అంగీకరించాయని వెల్లడించారు. తదుపరి విడత చర్చలు అక్టోబర్ 5న ప్రారంభం కానున్నాయని తెలిపారు. రాబోయే 90 రోజులు ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలలో ఒక నిర్ణయాత్మక కాలం కాగలదని పేర్కొన్నారు. శుక్రవారం ముంబయిలో కెనడా వాణిజ్య శాఖ మంత్రి మనిందర్ సిద్ధూతో కలిసి ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంపై నాలుగో విడత చర్చలను పూర్తి చేసినట్లు చెప్పారు. చర్చలు ఫలప్రదంగా సాగాయని పేర్కొన్న గోయల్, చర్చల వేగాన్ని పెంచాలని ఇరు దేశాలు నిర్ణయించుకున్నాయని అన్నారు.

# సోనియా గాంధీకి దిల్లీ కోర్టు షాక్

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి దిల్లీ కోర్టు షాక్ ఇచ్చింది. 1983లో భారత పౌరసత్వం పొందేందుకు మూడేళ్ల ముందే సోనియా గాంధీ పేరును ఓటర్ల జాబితాలో చేర్చారన్న ఆరోపణపై విచారణకు నిరాకరిస్తూ గతంలో మేజిస్ట్రేట్ ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలైన రివిజన్ పిటిషన్‌ను అనుమతించింది. ఈ పిటిషన్?ను తిరిగి విచారణ చేపట్టాలంటూ దిల్లీ కోర్టు సోమవారం ఆదేశించింది. మేజిస్ట్రేట్ ఉత్తర్వును సరైన వివరణ లేనిదిగా పేర్కొంటూ ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే దానిని కొట్టివేశారు. రౌస్ అవెన్యూ కోర్టుల సెంట్రల్ దిల్లీ కోర్ట్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అడ్వకేట్ వికాస్ త్రిపాఠి ఈ పిటిషన్?ను దాఖలు చేశారు.

“భారతీయ నాగరిక్ సురక్షా సంహితలోని సెక్షన్ 175(3)ను పాటించకపోవడం, ముఖ్యంగా సంబంధిత పోలీస్ అధికారి వాదనలు వినకపోవడం, సంబంధిత పోలీస్ స్టేషన్ నుంచి స్టేటస్ రిపోర్ట్ తెప్పించకపోవడం వంటి కారణాల వల్ల సదరు ఉత్తర్వులో చట్టపరంగా స్పష్టమైన లోపం ఉంది. చట్టం ప్రకారం ఉన్న రెండు మార్గాలను అంటే ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించడం లేదా ప్రత్యామ్నాయంగా బీఎన్ఎస్ఎస్ కింద విచారణ జరపడం వంటి అంశాలను మేజిస్ట్రేట్ పరిగణనలోకి తీసుకోనందున ఆ ఉత్తర్వులో ఎటువంటి వివరణా లేదని స్పష్టమవుతోంది.” అని న్యాయమూర్తి అన్నారు.

**‘ఆ చట్టపరమైన ప్రత్యామ్నాయాలను మెజిస్ట్రేట్ పరిశీలించలేదు’**



ఫిర్యాదులో గుర్తించదగిన నేరం జరిగినట్లు వెల్లడైందా లేదా అనే ప్రధాన అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండానే మేజిస్ట్రేట్ పౌరసత్వం అనే అంశం వైపు మళ్లారని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించడం లేదా దీచీూా కింద ప్రొసీడింగ్స్ నిర్వహించడం అనే చట్టపరమైన ప్రత్యామ్నాయాలను మెజిస్ట్రేట్ పరిశీలించలేదని కోర్టు స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే తాజా వాదనలు విన్న న్యాయస్థానం కారణాలతో కూడిన ఉత్తర్వు జారీ చేయాలని మేజిస్ట్రేట్‌కు తిరిగి పంపింది. ఈ కేసు తదుపరి విచారణ కోసం సెప్టెంబర్ 29కి వాయిదా వేశారు. ఈ తీర్పును దిల్లీ కోర్టు తాజాగా పక్కనబెట్టడంతో దర్యాప్తునకు మార్గం సుగమం అయ్యింది.

**అసలు ఈ కేసు ఏంటంటే?**

కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 1983లో భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే 1980లో ఓటర్‌గా రిజిస్టర్ చేసుకున్నారని ఆరోపిస్తూ దిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ మేరకు ఆమె ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించారని, ఆ వ్యవహారంలో ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్? కోరారు. 1983లో సోనియాకు భారత పౌరసత్వం వచ్చింది. 1980 నాటి ఓటర్ జాబితా అంటూ గతంలో బీజేపీ నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. గాంధీ కుటుంబ సభ్యులైన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీతో పాటు సోనియా పేరును చేర్చారని అందులో పేర్కొన్నారు. అప్పటికీ ఆమె ఇంకా ఇటలీ పౌరసత్వం కలిగి ఉన్నారని చెప్పారు. అయితే దానిపై విమర్శలు రావడంతో 1982లో ఓటర్ జాబితా నుంచి ఆమె పేరు తొలగించారని, 1983లో మళ్లీ కనిపించిందని రాసుకొచ్చారు. అప్పుడు కూడా పౌరసత్వం రావడానికన్నా ముందే మళ్లీ జాబితాలోకి పేరు వచ్చి చేరిందని ఆరోపించారు. రాజీవ్‌ను వివాహమాడిన తర్వాత పౌరసత్వం రావడానికి 15 ఏళ్లు ఎందుకు పట్టిందని ఇక్కడ ప్రశ్నించడం లేదు. ముందే ఓటర్ జాబితాలో ఆమె పేరు కనిపించడం ఎన్నికల ప్రక్రియ దుర్వినియోగం కాకపోతే ఇంకేంటి?” అని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే దాఖలైన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది.

# మరో చైనా కారాదనే భారత్‌పై అమెరికా టార్గెట్!

పోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో భారత్‌పై ఆంక్షలు విధించిన అమెరికా, మరోసారి అదే దారిలో పయనిస్తోంది. ఈసారి రష్యా నుంచి చౌకగా ముడిచమురు కొనుగోలు చేస్తోందనే సాకుతో ఏకంగా 100 శాతం టారిఫ్‌లు విధించేందుకు సిద్ధమైంది. అయితే అమెరికా అసలు ఉద్దేశం రష్యాను కట్టడి చేయడమా? లేక ఆసియాలో మరో ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న భారత్‌ను అడ్డుకోవడమా? ఈ ఒత్తిళ్లకు భారత్ తలొగ్గుతుందా? ఇప్పుడు తెలుసుకుందాం.

**రష్యా నుంచి ఇంధనం కొనే దేశాలపై 100 శాతం టారిఫ్ విధించే అధికారం**

భారత్‌పై అగ్రరాజ్యం అమెరికా మరోసారి ఆంక్షల అస్త్రాన్ని తెరపైకి తెచ్చింది. రష్యా నుంచి భారత్ ముడిచమురు కొనుగోలు చేయకుండా అడ్డుకోవడమే లక్ష్యమంటూ టారిఫ్‌ల పేరిట బెదిరింపులకు పాల్పడుతోంది. అయితే భారత్‌ను మరో చైనాలా మారనివ్వకూడదనే వ్యూహంతోనే వాషింగ్టన్ అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. 1998లో పోఖ్రాన్ అణు పరీక్షల సమయంలో భారత్‌పై అమెరికా ఆంక్షలు విధించగా, సరిగ్గా 25 ఏళ్ల క్రితం 2001 సెప్టెంబర్‌లో నాటి జార్జ్ బుష్ ప్రభుత్వం వాటిని ఎత్తివేసింది. కానీ 25 ఏళ్ల తర్వాత అమెరికా మళ్లీ భారత్‌పై చర్యలకు సిద్ధమైంది. యూఎస్ కాంగ్రెస్ ఉభయ సభల ఆమోదం పొందిన ‘లిండ్సే ఓ గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026’పై సెప్టెంబర్ 19న అధ్యక్షుడు ట్రంప్ సంతకం చేశారు. దీని ప్రకారం రష్యా నుంచి ఇంధనం కొనే దేశాలపై 100 శాతం మేర టారిఫ్‌లు విధించే అధికారం అమెరికా అధ్యక్షుడికి దక్కుతుంది. ఈ బిల్లు ప్రధాన లక్ష్యం రష్యా ఇంధనాన్ని అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్న చైనా, భారత్‌లే అన్నది స్పష్టంగా అర్థమవుతోంది.

**ఇరు దేశాల సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం**

ఈ చర్యలు విజయవంతం అవుతాయా లేదా అన్నది పక్కన పెడితే ఇవి ఇరు దేశాల సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ఈ బిల్లు ద్వైపాక్షిక సంబంధాలపై ప్రతికూల పరిణామాలకు దారితీయొచ్చని భారత విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఏడాది కాలంగా అమెరికా–భారత్ సంబంధాలకు తగులుతున్న ఎదురుదెబ్బల్లో ఈ ఆంక్షల బిల్లు అతిపెద్దది కావొచ్చని ప్రముఖ విదేశాంగ విధాన



నిపుణుడు మైఖేల్ కుగెల్‌మన్ ఎక్స్ లో పేర్కొన్నారు. 1998లో అణుశక్తిగా మారాలనే అత్యున్నత లక్ష్యం కోసం ఆంక్షలు ఎదుర్కొన్న భారత్ 2026లో మాత్రం కేవలం తన రోజువారీ ఇంధన అవసరాలు తీర్చుకుంటున్నందుకు టారిఫ్‌ల ముప్పు ఎదుర్కొంటోంది. ట్రంప్ ప్రభుత్వం భారత్‌ను ఎందుకు లక్ష్యంగా చేసుకుందనే విషయాన్ని పరిశీలిస్తే దీని వెనుక ఉన్న ప్రధాన కారణం భవిష్యత్తులో భారత్ మరో చైనాలా, అంటే అమెరికాకు సవాల్ విసిరే ఆసియా దిగ్గజంగా మారకూడదనే వ్యూహమేనని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

మార్చిలో భారత్‌లో పర్యటించిన అమెరికా విదేశాంగ శాఖ సహాయ మంత్రి క్రిస్టోఫర్ లాండౌ వ్యాఖ్యలు ఈ వాదనకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. 20 ఏళ్ల క్రితం చైనాతో చేసిన తప్పును భారత్‌తో చేయదల్చుకోలేదని ఆయన అప్పట్లో వ్యాఖ్యానించారు. తాము మార్కెట్లను అభివృద్ధి చేసుకునే అవకాశం ఇస్తే, ఆ తర్వాత మీరు వాణిజ్యపరంగా మమ్మల్నే దెబ్బకొడతారు అని ఆయన అన్నారు.

**భారత్ మరో చైనాలా అమెరికాకు సవాల్ విసరకూడదనే వ్యూహం**

అమెరికా చైనాతో చేసిన ఆ తప్పు ఏంటి అనే విషయాన్ని పరిశీలిస్తే 1970వ దశకం నుంచి అమెరికా, చైనాకు సాంకేతికత, పెట్టుబడులు, మార్కెట్ యాక్సెస్ ఇస్తూ ప్రోత్సహించింది. 1980లో అమెరికా ఆర్థిక వ్యవస్థలో కేవలం 7 శాతంగా ఉన్న చైనా జీడీపీ, 2025 నాటికి 19.5 ట్రిలియన్ డాలర్లకు చేరడం సహా అమెరికా ఆర్థిక వ్యవస్థలో 64 శాతానికి చేరింది. ప్రపంచ తయారీ రంగంలో చైనా వాటా 3 శాతం నుంచి 31.8 శాతానికి పెరిగింది. చైనా అభివృద్ధి చెందితే ప్రజాస్వామ్య దేశంగా మారుతుందని అమెరికా భావించగా అది రాజకీయంగా, ఆర్థికంగా అతిపెద్ద శత్రువుగా పరిణమించింది. అందుకే ఆ తప్పును రిపీట్ చేయకూడదని, భారత్‌ను తన ప్రయోజనాలకు అనుకూలమైన భాగస్వామిగా మాత్రమే ఉంచాలని అమెరికా భావిస్తోంది.

**ముడిచమురు అవసరాల్లో 88 శాతం దిగుమతులపైనే ఆధారపడిన భారత్**

అయితే నాటో కూటమి దేశాల మాదిరిగా అమెరికా ఆధిపత్యానికి భారత్ తలొగ్గే పరిస్థితి లేదు. భారత విదేశాంగ విధానం ఎప్పుడూ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి ఆధారంగానే సాగుతోంది. 140 కోట్ల మంది భారతీయుల ఇంధన భద్రతే తమ ప్రథమ ప్రాధాన్యమని విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ తరచూ స్పష్టంగా చెబుతూనే ఉన్నారు. ఇంధన లభ్యత, సరసమైన ధరలు, మార్కెట్ పరిస్థితుల ఆధారంగానే భారత్ నిర్ణయాలు ఉంటాయని అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ ఇటీవల తేల్చిచెప్పారు. 2024–25 నాటికి తమ ముడిచమురు అవసరాల్లో 88 శాతం దిగుమతులపైనే ఆధారపడిన భారత్‌కు రష్యా నుంచి వచ్చే చౌక చమురును వదులుకోవడం సాధ్యం కాదన్నారు.

మరి అమెరికా ఒత్తిడిని భారత్ తట్టుకోగలదా అంటే 1998లో ఆంక్షలు విధించినప్పుడు భారత్ కుంగిపోలేదు. స్వదేశీ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకుంటూనే అమెరికాతో సంబంధాలు కొనసాగించింది. చివరకు 2001లో అమెరికానే దిగివచ్చి ఆంక్షలు ఎత్తివేసింది. 2008 ఇండో– ఖూ అణు ఒప్పందంతో భారత్‌ను అణుశక్తిగా గుర్తించింది. ఇప్పుడు కూడా భారత్ ఈ టారిఫ్ బెదిరింపులను అధిగమించాల్సి ఉంది. తన ఇంధన, సైనిక వనరులను వైవిధ్యపర్చుకుంటూ తయారీ రంగాన్ని బలోపేతం చేసుకోవాలి. అమెరికా సైతం ఒక విషయాన్ని గుర్తించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బంధం అనేది పరస్పర ప్రయోజనాలపై ఆధారపడి ఉండాలని, ఆధిపత్యం చలాయిస్తే కుదరదని స్పష్టం చేస్తున్నారు. భారత్‌ను భయపెట్టి రష్యా చమురును ఆపాలని చూస్తే, అది ద్వైపాక్షిక సంబంధాలను దెబ్బతీయడమే తప్ప భారత్ ఎదుగుదలను ఆపలేదని పేర్కొంటున్నారు.

## యూపీఐ ఛార్జీలు వద్దు..

యూపీఐ లావాదేవీలపై ప్రతిపాదిత మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) లేదా ఇతర అదనపు ఛార్జీల నుంచి తమకు మినహాయింపు ఇవ్వాలని ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ (ఏఐఎంఆర్ఏ) కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఇప్పటికే అత్యల్ప లాభాలతో వ్యాపారాలు నిర్వహిస్తున్నామని, ఈ అదనపు భారం తమ మనుగడను దెబ్బతీస్తుందని అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏఐఎంఆర్ఏ లేఖ రాసింది. దేశవ్యాప్తంగా 1.50 లక్షల మందికి పైగా చిన్న, మధ్య తరహా మొబైల్, ఎలక్ట్రానిక్స్ రిటైలర్లకు తాము ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు అసోసియేషన్ తెలిపింది. తాము కేవలం 0.75% నుంచి 1.5% నికర లాభాలతో వ్యాపారాలు సాగిస్తున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో యూపీఐ లావాదేవీలపై 0.4% ఎండీఆర్ విధిస్తే అది నేరుగా తమ లాభాలను హరిస్తుందని పేర్కొంది. ఉదాహరణకు, నెలకు రూ. 10 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు యూపీఐ లావాదేవీలు జరిపే రిటైలర్‌పై ప్రతి నెలా రూ.4,000 నుంచి రూ. 16,000 వరకు అదనపు ఆర్థిక భారం పడుతుందని వివరించింది. విక్రయాలు పడిపోవడం, నిర్వహణ ఖర్చులు పెరగడంతో మొబైల్ రిటైల్ రంగం ఇప్పటికే తీవ్ర ఒత్తిడిలో ఉందని అసోసియేషన్ తెలిపింది. దీనికి తోడు స్మార్ట్‌ఫోన్ల ధరలు కూడా విపరీతంగా పెరిగాయని, 2025లో రూ. 10,000కు లభించిన ఎంట్రీ–లెవల్ స్మార్ట్‌ఫోన్ ధర ప్రస్తుతం రూ. 17,000కు చేరిందని, 2026 డిసెంబర్ నాటికి ఇది రూ. 20,000కు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో చిన్న, మధ్య తరహా రిటైలర్లకు యూపీఐ ఎండీఆర్ నుంచి పూర్తి మినహాయింపు ఇవ్వాలని, తక్కువ ఖర్చుతో కూడిన డిజిటల్ చెల్లింపుల ప్రక్రియను కొనసాగించాలని ఏఐఎంఆర్ఏ ప్రభుత్వాన్ని కోరింది. ఫీజుల నిర్మాణంపై నిర్ణయం తీసుకునే ముందు వాణిజ్య సంఘాలతో సంప్రదింపులు జరపాలని విజ్ఞప్తి చేసింది.

## డ్రోన్ల దాడికి రష్యా ప్రతీకారం..

## జపోరిఝియాపై భీకర దాడులు

రష్యా–ఉక్రెయిన్ మధ్య యుద్ధ ఉద్రిక్తతలు మరోసారి పరాకాష్ఠకు చేరాయి. ఆదివారం నాడు రష్యా భూభాగంపై ఉక్రెయిన్ వెయ్యికి పైగా డ్రోన్లతో భారీ దాడికి పాల్పడటంతో, మాస్కో ప్రతీకార చర్యలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఉక్రెయిన్‌లోని కీలక నగరమైన జపోరిఝియాను లక్ష్యంగా చేసుకుని రష్యా బలగాలు విరుచుకుపడుతున్నాయి. జపోరిఝియాలోని షాపింగ్ మాల్స్, నివాస సముదాయాలపై రష్యా దాడులు చేస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ దాడుల్లో పలువురు పౌరులు గాయపడినట్లు ఆయన పేర్కొన్నారు. కాగా, తాజా పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, రష్యాలోని చమురు శుద్ధి కర్మాగారాలను లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని, ఇది మాస్కో నియంత్రణ కోల్పోయేలా చేసిందని వ్యాఖ్యానించారు. ఇరు దేశాలు పరస్పర దాడులకు తెగబడుతుండటంతో ప్రస్తుతం కాల్పుల విరమణకు ఉన్న అవకాశాలు క్షీణించాయి. మరోవైపు, ఈ వారం న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం జరగనుంది. ఈ క్రమంలో రష్యాతో ఉద్రిక్తతలను తగ్గించే మార్గాలపై చర్చించేందుకు జెలెన్‌స్కీ, ట్రంప్‌తో భేటీ అయ్యే అవకాశం ఉందని సమాచారం

## రామ మందిరంలో భారీ కుంభకోణం

అయోధ్య రామ మందిరంలో భక్తులు సమర్పించిన విరాళాల చోరీకి సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆలయంలో ఏకంగా 105 సార్లు విరాళాల అపహరణ జరిగినట్లు సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిర్ధారించింది. ఈ మేరకు సోమవారం సుప్రీంకోర్టుకు సిట్ తన నివేదికను సమర్పించింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ కేసుకు సంబంధించిన సిట్ నివేదికలోని కీలక అంశాలను ధర్మాసనం ముందుంచారు. సీసీటీవీ ఫుటేజీతో పాటు ఇతర ఆధారాలను విశ్లేషించి నిందితులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. సాధారణంగా విరాళాలకు సాఫ్ట్‌వేర్ ద్వారా రశీదులు జారీ చేసి, ఆ నగదును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాకర్‌లో భద్రపరుస్తారు. అయితే, ఈ ప్రక్రియలో భారీగా అవకతవకలు జరిగినట్లు దర్యాప్తులో తేలింది. ప్రస్తుతం దర్యాప్తు తుది దశకు చేరుకుందని, సెప్టెంబర్ 25 నాటికి ఛార్జిషీట్ దాఖలు చేసే అవకాశం ఉందని మెహతా కోర్టుకు వివరించారు. ఈ కేసులో ఇప్పటివరకు ఎనిమిది మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో అవినాష్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవకుశ్ మిశ్రా, మనీశ్ కుమార్ యాదవ్, కరుణేశ్ పాండే, రామాశంకర్ మిశ్రా, సుభాష్ శ్రీవాస్తవ, రామ్ శంకర్ యాదవ్ ఉన్నారు. నిందితులపై భారతీయ న్యాయ సంహితతో పాటు అవినీతి నిరోధక చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. విరాళాల దుర్వినియోగంపై ఆరోపణలు వెలుగులోకి రావడంతో రామ్ మందిర్ ట్రస్టులో కీలక మార్పులు చేశారు. చంపత్ రాయ్, అనిల్ మిశ్రాలు తప్పుకున్న అనంతరం, ఆలయ పరిపాలన కోసం సీఈఓ నేతృత్వంలో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేశారు. రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రాను నూతన సీఈఓగా నియమించారు. కాగా, సిట్ నివేదిక ప్రతిని తమకు అందజేయాలన్న పిటిషనర్ల అభ్యర్థనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

## రష్యా ఎన్నికల్లో పుతిన్ పార్టీ ఘనవిజయం

ఒకవైపు ఉక్రెయిన్‌తో ఐదేళ్లుగా సుదీర్ఘంగా యుద్ధం కొనసాగుతున్న వేళ రష్యాలో జరిగిన తొలి పార్లమెంట్ ఎన్నికల్లో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మద్దతు ఉన్న యునైటెడ్ రష్యా పార్టీ భారీ ఆధిక్యం సాధించింది. దేశంలో ఉక్రెయిన్‌తో యుద్ధానికి ప్రజల మద్దతు ఉందో లేదో తెలుసుకోవడానికి ఈ ఎన్నికలను ఒక పరీక్షలా భావించగా, క్రెమ్లిన్ (రష్యా ప్రభుత్వం) ఊహించిన విధంగానే పుతిన్ వర్గానికి స్పష్టమైన మెజార్టీ లభించింది. రష్యా ఎన్నికల సంఘం (రష్యా సెంట్రల్ ఎలక్షన్ కమిషన్) వెల్లడించిన ప్రాథమిక ఫలితాల ప్రకారం అధికార యునైటెడ్ రష్యా పార్టీకి 57.83 శాతం ఓట్లు వచ్చాయి. మొత్తం 95 శాతానికిపైగా ఓట్లు లెక్కించగా కౌంటింగ్ ఇంకా సాగుతోంది. దీంతో అధికార పార్టీ విజయం ఖాయమైందనే చెబుతున్నారు. 2021లో చివరిసారిగా జరిగిన గత ఎన్నికల్లో ఈ పార్టీకి 49.8 శాతం ఓట్లు రాగా, ఈసారి ఉక్రెయిన్‌తో యుద్ధం జరుగుతున్నప్పటికీ ఓటు బ్యాంకును గణనీయంగా పెంచుకుందని చెబుతున్నారు.

**స్టేట్ డ్యూమాలో 355 సీట్లు**

రష్యా పార్లమెంటులోని దిగువ సభను స్టేట్ డ్యూమా అంటారు. స్టేట్ డ్యూమాలో సగం సీట్లకే ఎన్నికలు నిర్వహిస్తారు. మిగతా సగం సింగిల్ మెంబర్ నియోజకవర్గాల ద్వారా భర్తీ చేస్తారు. ఇందులో మొత్తం 450 సీట్లు ఉండగా వీటిల్లో 225 స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం అధికార పార్టీ 225 సింగిల్ మెంబర్ నియోజకవర్గాల్లోనూ 208 చోట్ల ఆధిక్యంలో ఉంది. ఓవరాల్‌గా ప్రాథమిక ఫలితాల ప్రకారం యునైటెడ్ రష్యా పార్టీకి 450కు గానూ 355 సీట్లు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంటే దాదాపు మూడింట రెండొంతుల స్థానాల్ని ఈ పార్టీ గెలుచుకునే దిశగా సాగుతోంది. స్టేట్ డ్యూమాలో మెజార్టీ కోసం 301 సీట్లు గెలవాల్సి ఉంటుంది. యునైటెడ్ రష్యా 2003 నుంచి స్టేట్ డ్యూమాలో మెజార్టీ కొనసాగిస్తోంది. తాజా ఫలితాలు కూడా అదే ఆధిపత్యాన్ని సూచిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 57 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోటీలో ఉన్న ఇతర ప్రధాన ప్రతిపక్ష పార్టీల విషయానికి వస్తే కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ది రష్యన్ ఫెడరేషన్ (జ్రాఖీ) 13.8 శాతం సీట్లతో రెండో స్థానంలో నిలిచింది. లిబరల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ రష్యా (ాణూ=) 8.99 శాతం, న్యూ పీపుల్ పార్టీ 7.96 శాతం మేర ఓట్లను సాధించాయి. ‘ఏ జస్ట్ రష్యా’ పార్టీకి 4.96 శాతం ఓట్లు రాగా పార్లమెంటులోకి ప్రవేశం కూడా కోల్పోయింది. రష్యా పార్లమెంటులోకి ప్రవేశించాలంటే కనీసం 5 శాతం ఓట్లు పొందాల్సి ఉంటుంది. ఇక ఈ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగలేదని పశ్చిమ దేశాలు విమర్శిస్తున్నాయి. ముఖ్యంగా విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఎన్నికల ప్రక్రియను పూర్తిగా నియంత్రించిందని, పుతిన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన ప్రతిపక్షాలు పోటీలో లేకుండా చేశారని ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా యుద్ధానికి వ్యతిరేకంగా ‘శాంతి, స్వేచ్ఛ’ అనే నినాదంతో పోటీలోకి దిగాలని భావించిన లిబరల్ పార్టీ ‘యాబ్లోకో’ను కావాలనే పోటీ నుంచి తప్పించినట్లు మండిపడ్డాయి. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిందన్న సాకుతో రష్యా సుప్రీం కోర్టుతో ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆ పార్టీని నిషేధించేలా చేశాయని పేర్కొన్నాయి. ఇదే సమయంలో రష్యాలోని పలు ప్రాంతాల్లో గవర్నర్లు, ప్రాంతీయ శాసనసభలకు కూడా ఎన్నికలు నిర్వహించారు. ఇక్కడ కూడా ప్రాథమిక ఫలితాల్లో యునైటెడ్ రష్యా మద్దతున్న అభ్యర్థులే మెజార్టీ ప్రాంతాల్లో ఆధిక్యంలో ఉన్నారు. ఈ పార్టీకి చెందిన రమ్జాన్ కదిరోవ్ ఏకంగా 99.85 శాతం ఓట్లతో విజయం సాధించినట్లు సీఈసీ డేటాను ఉటంకిస్తూ రష్యా మీడియా తెలిపింది.

# పేద ప్రజల సంక్షేమమే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

సెంటర్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు. 10 ఎకరాల విస్తీర్ణంలో రూ.2.70 కోట్లతో చేపట్టనున్న మల్లనూర్ జూనియర్ కాలేజి పనులకు భూమిపూజ చేసిన ముఖ్యమంత్రి. కుప్పం మున్సిపాలిటీ లో రూ.38 కోట్ల విలువైన ప్రభుత్వ పనులకు శంకుస్థాపన చేసిన సీఎం. వ్యవసాయ ఫీడర్ల కోసం 15 మెగావాట్ల పీఎం కుసుమ్ సోలార్ ప్రాజెక్టులను ప్రారంభించిన చంద్రబాబు.కార్యక్రమానికి హాజరైన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. చంద్రబాబు నాయుడు ప్రజలతో నేరుగా మాట్లాడారు ప్రజలు మాట్లాడుతూ మీ పాలనలో అద్భుతంగా సంక్షేమం కొనసాగుతున్నదని అన్ని పథకాలు నేరుగా అందుతున్నాయని లబ్ధిదారులు అన్నారు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కుప్పం చంద్రబాబు పర్యటంలో తరలివచ్చారు గత పర్యటనలకు భిన్నంగా చంద్రబాబునాయుడు కుప్పం పర్యటన కొనసాగింది నిత్యం ప్రజలతో మమేకమవుతూ చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పార్టీ కార్యకర్తలకు నాయకులతో మాట్లాడుతూ వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు అక్కడే ఉన్న అధికారులకు పార్టీ నాయకులకి కార్యకర్తలకు వెంటనే సహాయం చేయాలని చంద్రబాబు ఆదేశించారు

ఏ పని చేయాలన్నా కుప్పం నుంచే నాంది పలుకుతాం.

నారావారి పల్లె నాకు జన్మను ఇస్తే కుప్పం నాకు రాజకీయ జీవితాన్ని ఇచ్చిందని సీఎం చంద్రబాబు అన్నారు. కుప్పంలో సీఎం మాట్లాడుతూ.. ఏ పని చేయాలన్నా కుప్పం నుంచే నాంది పలుకుతాం.

గడచిన రెండేళ్లలో రెట్టింపు ఉత్సాహంతో అభివృద్ధి పనులు చేస్తున్నాం. కుప్పాన్ని ఓ మోడల్ నియోజకవర్గంగా మార్చేందుకు అవసరమైన ప్రణాళికలన్నీ చేస్తున్నాం.

హంద్రీనీవా కాలువ ద్వారా కుప్పానికి నీరు తీసుకువచ్చి 133 చెరువులను నింపగలిగాం.

ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన కరవు పరిస్థితులు నెలకున్నాయి. త్వరలో యామిగాని పల్లి, మనపల్లి ప్రాంతాల్లో రిజర్వాయర్లను ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నాం.

కుప్పంలో 550 పైగా మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను లిఫ్ట్ ఇరిగేషన్, పైపులైన్లతో అనుసంధానం చేస్తాం.

పశుదాణాకు కూడా ఇబ్బంది లేకుండా కార్యాచరణ చేపట్టాం.

రాష్ట్రంలో ప్రకృతి సేద్యం, పీఎండీఎస్ విధానాల ద్వారా ఎల్ నినోను మన రైతులంతా ఎదుర్కోవాలి.

మైక్రో ఇరిగేషన్ ద్వారా ఉద్యాన పంటలను కూడా సాగు చేసేలా చర్యలు చేపట్టాం. ఈ ఏడాది మన రిజర్వాయర్లలో తక్కువ నీరు ఉంది. మిగిలిన నీటిని సద్వినియోగం చేసుకోవాలి.



చిరు ధాన్యాల పంటల ద్వారా తక్కువ నీటి వినియోగంతో సాగు చేసే ఆస్కారం ఉంది. పశుపోషణ, పౌల్ట్రీ లాంటి అంశాలపై దృష్టి సారించటం ద్వారా ఎక్కువ ఆదాయాన్ని రైతులు, మహిళలు సాధించే అవకాశం ఉంటుంది.

రెండు నెలల క్రితం పర్యటనకు వచ్చినప్పుడు కుప్పంలో రూ. 7939 కోట్ల విలువైన పనులు ప్రాజెక్టుల శంకుస్థాపన చేశాం. ఇప్పుడు మళ్లీ కుప్పం మున్సిపాలిటీలో రూ. 38 కోట్ల విలువైన ప్రభుత్వ పనులకు శంకుస్థాపన చేశాం. అలాగే రూ.289 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కూడా భూమి పూజ నిర్వహించాం. రూ.3.30 కోట్ల సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ, మెటీరియల్ రికవరీ ప్లాంట్ ప్రారంభించాం. వ్యవసాయ ఫీడర్ల కోసం 14-15 మెగావాట్ల పీఎం కుసుమ్ సోలార్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించాం.రూ.10 కోట్లతో 35 పాఠశాలల్లో వివిధ అభివృద్ధి పనులు, ఎన్ఎపీసీ భవనంలో మానస సరోవర్ గ్లోబల్ యూనివర్సిటీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభించుకున్నాం.

రూ.2 కోట్లతో స్థానిక ఉత్పత్తులను విక్రయించుకునేలా ఆధునిక రైతు బజార్ నిర్మిస్తాం. రూ.13 కోట్ల వ్యయంతో కుప్పం ఆర్డీఓ కార్యాలయం, డీఎస్పీ కార్యాలయాలను కూడా నిర్మిస్తున్నాం.

అలాగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను రూ.15 కోట్ల వ్యయంతో చేపడతాం.

రూ.8 కోట్ల వ్యయంతో కుప్పం మున్సిపాలిటీ పరిధిలో హైమాస్ట్ వీధి దీపాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.

మున్సిపాలిటీ పరిధిలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం కూడా పూర్తి చేస్తున్నాం.

రూ.184 కోట్ల వ్యయంతో మున్సిపాలిటీ పరిధిలో అండర్ గ్రౌండ్ యుటిలిటీని నిర్మించాలని నిర్ణయించాం.

హంద్రీనీవా సుజల స్రవంతి కుప్పం బ్రాంచ్ కెనాల్ ద్వారా బీరువాని పల్లె వద్ద రూ.45 కోట్లతో ఓ రిజర్వాయర్ నిర్మిస్తాం. మల్లనూరు దగ్గర రూ.27 కోట్ల వ్యయంతో ఓ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేస్తాం. రూ. 16 కోట్ల వ్యయంతో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు నిర్మించేలా, హెరిటేజ్ గ్రానైట్ స్టోన్ క్లస్టర్ ఏర్పాటు చేయబోతున్నాం. కుప్పం మార్కెట్ యార్డులో రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశాం.

రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు డిజిటల్ లిటరసీతో పాటు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేలా శిక్షణ అందిస్తున్నాం. కుప్పంలోనూ 8500 మంది మహిళలకు శిక్షణ అందుతోంది.

కుప్పంలో 32 పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. రెండేళ్లలో పరిశ్రమలు, అనుబంధ కార్యక్రమాలతో యువతకు ఉద్యోగాలు ఉపాధి వచ్చింది.

స్థానికంగా వచ్చిన పరిశ్రమల్లో స్థానిక యువతకే ఉద్యోగాలు వచ్చేలా నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. బిర్లా ఇనిస్టిట్యూట్ ఇప్పటికే నైపుణ్య శిక్షణ ఇస్తోంది. మానస సరోవర్ గ్లోబల్ యూనివర్సిటీ ద్వారా నైపుణ్య శిక్షణ అందిస్తాం అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# రాష్ట్రవ్యాప్తంగా చెరువుల ఆధునికీకరణ

-మొదటిపేజీ తరువాయి

ఫకృద్దీన్ పాలెంలోని మైసమ్మ చెరువును రాష్ట్రానికే ఒక మోడల్‌గా అభివృద్ధి చేసినట్లు వివరించారు. చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ ఎయిర్ జిమ్, పిల్లల పార్కును ఆయన ప్రారంభించారు. చెరువు గట్టుపై కలియదిరుగుతూ, అక్కడి వృక్షాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువు మధ్యలో నూతనంగా నిర్మిస్తున్న నందీశ్వరుడి సహిత శివుని విగ్రహాన్ని పరిశీలించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా చెరువు గట్టును బలోపేతం చేసి, పచ్చదనంతో నింపారు. ప్రజలు వ్యాయామం చేసుకునేలా ఓపెన్ జిమ్‌తో పాటు, జాతీయ భావాన్ని పెంపొందించేలా జెండా స్థూపాన్ని కూడా ఏర్పాటు చేశారు. చెరువు పక్కనే చిన్నారుల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన పార్కును పిల్లలతో కలిసి ప్రారంభించిన పవన్ కల్యాణ్, వారితో సరదాగా గడిపి చాక్లెట్లు పంచారు.



**రాష్ట్రవ్యాప్తంగా చెరువుల ఆధునికీకరణ**

ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన నిధులతో రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 కోట్లతో 105 చెరువుల సుందరీకరణ పనులు చేపట్టినట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గంలోనే రూ. 6 కోట్లతో 11 చెరువులను అభివృద్ధి చేస్తున్నామని, వీటికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కాకినాడ జిల్లా పరిధిలో అభివృద్ధి చేసిన 14 చెరువుల ఫొటో గ్యాలరీని తిలకించారు. ఈ నెలాఖరు నాటికి రాష్ట్రంలోని అన్ని చెరువుల పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పర్యటనలో భాగంగా ఆయన గ్రామ సచివాలయాన్ని, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# జనసేన తీర్థానికి వైఎస్ఆర్‌సీపీ సీనియర్ల దూరమా?

**ఒంగోలు** : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ఆర్‌సీపీ ప్రాధాన్యం క్రమంగా తగ్గుతున్న క్రమంలో, ఆ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు గుడ్‌బై చెబుతూ కొత్త దారులు వెతుక్కుంటున్నారు. విజయనగరం జిల్లా జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వైఎస్ఆర్‌సీపీకి రాజీనామా చేసిన వెంటనే నేరుగా టీడీపీ గూటికి చేరడం చర్చనీయాంశం అయింది. ప్రతిపక్షం నుంచి బయటకు వస్తున్న నేతలకు కూటమి రూపంలో రెండు వేదికలు అందుబాటులో ఉన్నప్పటికీ, మెజారిటీ నాయకులు జనసేన వైపు చూడకుండా కేవలం తెలుగుదేశం వైపే మొగ్గు చూపడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఈ పరిస్థితికి ప్రధాన కారణం జనసేనలో చేరిన తర్వాత లభిస్తుందనుకున్న ప్రాధాన్యత పై రాజకీయ నేతలకు ఉన్న అనుమానాలే. వైఎస్ఆర్‌సీపీ నుంచి బయటకు వచ్చి జనసేన తీర్థం పుచ్చుకున్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఉదంతం ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోంది. రాయలసీమ , ప్రకాశం జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న బాలినేని వంటి సీనియర్ నేత జనసేనలో చేరినప్పటికీ, ఆయనకు క్షేత్రస్థాయిలో ఆశించిన స్థాయిలో ప్రాధాన్యత లభించడం లేదనే అభిప్రాయం ఉంది. పైగా ఒంగోలు పరిసర నియోజకవర్గాల్లో కూటమి భాగస్వామి అయిన టీడీపీ స్థానిక నేతలతో బాలినేనికి తరచూ విభేదాలు రావడం, కూటమి శ్రేణుల మధ్య ఘర్షణలు వాతావరణం నెలకొనడం వంటివి ఆయనకు మరింత ఇరకాటంగా మారాయి.జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పార్టీ విషయంలో అనుసరిస్తున్న కఠినమైన



ఫిల్టరింగ్ విధానం కూడా ఈ వలసల వేగాన్ని తగ్గించింది. అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలోకి వచ్చే వారి విషయంలో పవన్ జాగ్రత్తలు వహిస్తున్నారు. గతంలో జనసేనను, పవన్ కళ్యాణ్‌ను వ్యక్తిగతంగా తీవ్రస్థాయిలో విమర్శించిన వైఎస్ఆర్‌సీపీ నేతలను, ,నియోజకవర్గాల్లో వివాదాస్పద ఇమేజ్ ఉన్న వారిని పార్టీలోకి చేర్చుకోవడానికి ఆయన సుముఖంగా లేరు. దీంతో పార్టీలోకి రావాలని ఆశపడే నేతలకు కనీసం గ్రీన్ సిగ్నల్ కూడా లభించని పరిస్థితి నెలకొంది. అధికారిక ప్రాధాన్యత , నియోజ కవర్గాల్లో పట్టు సాధించే క్రమంలో టీడీపీయే సరైన వేదిక అని జంపింగ్ నేతలు భావిస్తున్నారు. పాత వైఎస్ఆర్‌సీపీ నేతలకు నియోజకవర్గ స్థాయి వ్యవస్థలపై, అధికారులపై ప్రభావం చూపగలిగే బలమైన కేడర్ అవసరం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీకి గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు బలమైన యంత్రాంగం ఉంది. జనసేన ఓటు బ్యాంకు బలమైనదే అయినప్పటికీ, నియోజకవర్గంలో రాజకీయం నడపాలంటే టీడీపీ అధికారిక ఛత్రం కింద ఉండటమే రక్షణ అని సీనియర్ నాయకులు లెక్కింపులు వేస్తున్నారు.జనసేన అంతర్గత నిర్మాణం, నిర్ణయాల ప్రక్రియ కూడా ఇక్కడ ఒక అంశంగా మారింది. పవన్ కళ్యాణ్ చుట్టూ ఉన్న కోటరీ , పరిమితమైన పార్టీ పదవుల కేటాయింపు వల్ల, కొత్తగా చేరే వైఎస్ఆర్‌సీపీ మాజీ సీనియర్లకు సముచిత స్థానం దక్కుతుందా లేదా అనే సంశయం ఉండిపోయింది. బాలినేని శ్రీనివాసరెడ్డి ఉదంతాన్ని చూసిన తర్వాత చాలామంది వైఎస్ఆర్‌సీపీ సీనియర్లు జనసేనలోకి వెళ్లి మూలన పడేకంటే, నేరుగా టీడీపీలోకి వెళ్లి తమ ఉనికిని చాటుకోవడమే మేలు అనే ముగింపునకు వచ్చినట్లు కనిపిస్తోంది. ఈ పరిణామాలు క్షేత్రస్థాయిలో జనసేన విస్తరణకు కొంత అడ్డంకిగా మారినప్పటికీ, స్వచ్ఛమైన ఇమేజ్ ఉన్నవారినే పార్టీలోకి తీసుకోకూడదనే పవన్ కళ్యాణ్ వ్యూహం సుదీర్ఘకాలంలో పార్టీ సిద్ధాంతానికి మేలు చేస్తుందని జనసేన వర్గాలు వాదిస్తున్నాయి. అయితే, ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ బలహీనపడుతున్న ఈ కీలక సమయంలో వలసొచ్చే బలమైన నేతలను ఆకర్షించడంలో జనసేన వెనుకబడితే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని నిర్మించుకోవడం ఆ పార్టీకి అతిపెద్ద సవాలుగా మారే అవకాశముంది.

## ఏపీ తీరం వైపు దూసుకొస్తున్న వాయుగుండం..

-మొదటిపేజీ తరువాయి

దూరంలో ఉంది. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్‌లోని కళింగపట్నానికి 390 కిలోమీటర్లు, విశాఖపట్నానికి తూర్పున 470 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై కొనసాగుతోంది. రాబోయే 24 గంటల్లో ఈ వాయుగుండం పశ్చిమ వాయవ్య దిశగా ప్రయాణిస్తూ మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆ తర్వాత కూడా ఇదే దిశలో కదులుతూ సెప్టెంబర్ 23వ తేదీ రాత్రి నుంచి 24వ తేదీ తెల్లవారుజాము మధ్యలో తీవ్ర వాయుగుండంగానే ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాలను దాటుతుందని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా విశాఖపట్నం, గోపాల్‌పూర్ మధ్య ఇది తీరం దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరప్రాంతాల అధికారులు అప్రమత్తమయ్యారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు.

## లిక్కర్ స్కామ్‌ను పక్కదారి పట్టించేందుకే వైసీపీ కుట్ర

డీఎస్సీ నియామకాలపై ఫిర్యాదు చేసేందుకు విజయవాడలోని శాప్ కార్యాలయానికి వచ్చిన వారు అభ్యర్థులు కాదని, వారిలో చాలామంది రౌడీషీటర్లు, ఇతర కేసుల్లో నిందితులు ఉన్నారని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సంచలన ఆరోపణలు చేశారు. లిక్కర్ స్కామ్ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే వైసీపీ ఈ రాద్ధాంతం సృష్టిస్తోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు అనిత ఓ వీడియో పోస్ట్ చేశారు. శాప్ కార్యాలయం వద్దకు వచ్చిన వారి వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించామని అనిత తెలిపారు. "వారిలో విద్యపై అవగాహన ఉన్నవారు, ఏనాడైనా పరీక్ష రాసిన ముఖాలు ఒక్కటైనా ఉన్నాయా? డీఎస్సీపై మాట్లాడే అర్హత వారికి ఉందా?" అని అనిత ప్రశ్నించారు. కార్యాలయంలోకి వచ్చి అధికారులతో మాట్లాడే ధైర్యం లేక, గేటు బయటే కూర్చుని అల్లర్లకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఉపాధ్యాయులపై దాడులు చేయడం, రౌడీయిజం, దౌర్జన్యానికి పాల్పడటమే గొడ్డలి పార్టీ రాజకీయమా అని అనిత నిలదీశారు. చదువు పట్ల, చదువు చెప్పే ఉపాధ్యాయుల పట్ల జగన్‌కు కనీస గౌరవం కూడా లేదని దుయ్యబట్టారు. పదో తరగతి ప్రశ్నపత్రం లీక్ చేసిన వారికి, టీచర్ ఉద్యోగం కోసం పడే కష్టం ఎలా తెలుస్తుందని పరోక్షంగా విమర్శలు గుప్పించారు. డీఎస్సీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతోందని న్యాయస్థానమే స్పష్టం చేసినా, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను లక్ష్యంగా చేసుకుని గొడ్డలి పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఒకే అబద్ధాన్ని పదేపదే ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శాప్ కార్యాలయం వద్ద అల్లర్లకు పాల్పడిన వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని హోంమంత్రి స్పష్టం చేశారు. అందరిపైనా కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భావితరాలకు మార్గదర్శకులైన ఉపాధ్యాయులపై దాడులు చేయడం హేయమని, అలాంటి వారికి ప్రజాస్వామ్యంలో చోటు ఉండదని అనిత వ్యాఖ్యానించారు.

## ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు స్థానం లేదు




-మొదటిపేజీ తరువాయి

పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ పాఠశాలలు, ఉపాధ్యాయుల జోలికి వైఎస్సార్సీపీ రావడం మానుకోవాలని లోకేశ్ హెచ్చరించారు. వైఎస్సార్సీపీ ప్రేరేపిత రౌడీ షీటర్లు, గంజాయి- బ్లేడ్ బ్యాచుల పని పడతామని తేల్చిచెప్పారు. అందరూ దైవంలా భావించే గురువులను వైన్‌షాపులకు కాపలాగా పెట్టిన జగన్ ఉపాధ్యాయులను గౌరవిస్తారని అనుకోవడం భ్రమేనని విమర్శించారు. అత్యుత్తమ ఆటతీరుతో రాష్ట్ర, దేశ ప్రతిష్ఠను ప్రపంచానికి చాటిన క్రీడాకారులపై స్పోర్ట్స్ కోటా అవకతవకల పేరుతో ఫేక్ ఆరోపణలు చేయడం ద్వారా జగన్ దుర్బుద్ధి బయటపడిందన్నారు. వైఎస్సార్సీపీ రౌడీ షీటర్లకు సంబంధించిన వీడియోను 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

శాప్ కార్యాలయం వద్ద వైఎస్సార్సీపీ నేతల అల్లర్లను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. దేవినేని అవినాష్, జోగి రమేష్ రౌడీ గ్యాంగులతో శాప్ కార్యాలయం వద్ద రాళ్లు, కోడిగుడ్లతో అల్లర్లకు పాల్పడ్డారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాన్ని చుట్టుముట్టి ఉపాధ్యాయులపై దాడికి యత్నించడం హేయమైన చర్య అని మండిపడ్డారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటా టీచర్లపై దౌర్జన్యం చేయడం దుర్మార్గమన్నారు. కష్టపడి ఉద్యోగాలు సాధించిన క్రీడాకారులు, ఉపాధ్యాయులను అవమానించడం సరికాదని మంత్రి హితవు పలికారు.

ఉపాధ్యాయులపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య పద్ధతి కాదని అన్నారు. శాంతియుతంగా తమ సమస్యలను చెప్పుకునే అవకాశం ఉన్నా, ప్రభుత్వ కార్యాలయం వద్ద ఉద్రిక్తత సృష్టించడం తగదని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద అల్లర్లు, దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులపై దాడులకు పాల్పడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించడం వైఎస్సార్సీపీ నేతల విజ్ఞతకే వదిలేస్తున్నామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు.

**విష సంస్కృతి మరోసారి బయటపడింది**

చదువు చెప్పే టీచర్లపై దాడులతో వైఎస్సార్సీపీ మరోసారి తన విష సంస్కృతిని బయటపెట్టిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. ఎన్నో సవాళ్లను అధిగమించి డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు కల్పించడాన్ని వైఎస్సార్సీపీ ఓర్వలేకపోతోందని విమర్శించారు. ఉపాధ్యాయులంటే జగన్‌కు గిట్టదు కాబట్టే గతంలో వారిని మద్యం దుకాణాల ముందు కాపలా పెట్టారని ఆరోపించారు. ఇప్పుడు అదే ఉపాధ్యాయులపై రౌడీ మూకలతో దాడులు చేయించడం దురదృష్టకరమన్నారు. ఘటనకు బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి దాడులను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదని గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. శాప్ కార్యాలయం ముట్టడికి వైఎస్సార్సీపీ నేతలు ప్రయత్నించడంపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ఉందని, అయితే భౌతిక దాడులకు ఎలాంటి స్థానం లేదని స్పష్టం చేశారు. కష్టపడి ఉద్యోగాలు సాధించిన టీచర్లపై దాడులకు పాల్పడటం, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడంతో పాటు కుటుంబాలను మానసిక క్షోభకు గురిచేయడం అత్యంత హేయమైన చర్యగా దుయ్యబట్టారు. ఇంకా తామే అధికారంలో ఉన్నామనే భ్రమలో వైఎస్సార్సీపీ నేతలు వ్యవహరిస్తున్నారని, ప్రజలను రెచ్చగొట్టి ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టి రాష్ట్రంలో ఉద్రిక్తతలు పెంచడమే వారి లక్ష్యంగా కనిపిస్తోందని విమర్శించారు. టీచర్లపై భౌతిక దాడులకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి ఘటనలను కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని మంత్రి స్పష్టం చేశారు.

**ఉపాధ్యాయులపై రాళ్లు, రాడ్లు, వాటర్ బాటిళ్లతో దాడి**

వైఎస్సార్సీపీ నేతలపై మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించామని తెలిపారు. ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వైఎస్సార్సీపీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులపై రాళ్లు, రాడ్లు, వాటర్ బాటిళ్లతో దాడి చేయడానికి సిగ్గుండాలన్నారు. శాప్ కార్యాలయంపై వైఎస్సార్సీపీ నాయకులు దాడి చేయడం అత్యంత హేయమని మండిపడ్డారు. రాష్ట్రంలో క్రీడాకారులని అవమానించడం, ఉద్యోగులని అవమానించడం జగన్ రెడ్డికి అలవాటుగా మారిపోయిందని దుయ్యబట్టారు. 5 సంవత్సరాలు ఉపాధ్యాయ ఉద్యోగాన్ని భర్తీ చేయని జగన్ రెడ్డి ఈరోజు డీఎస్సీ గురించి మాట్లాడటం సిగ్గు చేటన్నారు. 10వ క్లాస్ పేపర్లు కొట్టేసినటువంటి వ్యక్తి జగన్ రెడ్డి అని దుయ్యబట్టారు. గొడ్డలి పార్టీ నాయకులు శాప్ కార్యాలయం మీద దౌర్జన్యానికి వెళ్లడం అనాగరికమన్నారు.

# ఘటనాస్థలాన్ని అణువణువూ పరిశీలించిన మందకృష్ణ మాదిగ

**తౌషిక్ మృతి ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలి.. సీబీఐ విచారణకు డిమాండ్**

**సింగరాయకొండ : సెప్టెంబర్ 22(మీ వార్త జిల్లా ప్రతినిధి)**
సయ్యద్ తౌషిక్ మృతి ఘటనపై కుటుంబ సభ్యులు వ్యక్తం చేస్తున్న అనుమానాల నేపథ్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఘటనాస్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. సింగరాయకొండలోని శ్రీచైతన్య నవోదయ కోచింగ్ సెంటర్‌ను సందర్శించిన ఆయన.. తౌషిక్ ఉంటున్న హాస్టల్ గది నుంచి ఘటన జరిగినట్లు చెబుతున్న బాత్రూం వరకు ప్రతి అంశాన్ని పరిశీలించారు. తౌషిక్ మృతి చెందినట్లు చెబుతున్న బాత్రూంలోని పరిస్థితులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి, అక్కడి ఎత్తు, స్థలం, సంబంధిత నిర్మాణ భాగాలను మెజరింగ్ టేప్‌తో కొలిచారు. ఘటన ఎలా జరిగి ఉండొచ్చనే అంశంపై అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోచింగ్ సెంటర్ ప్రాంగణంలోని సీసీ కెమెరాల స్థానాలు, హాస్టల్ పరిసరాలు, ఇతర కీలక ప్రాంతాలను కూడా పరిశీలించారు. తౌషిక్ మృతిపై కుటుంబ సభ్యులు వ్యక్తం చేస్తున్న అనుమానాలను దృష్టిలో ఉంచుకుని ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీ,



ఘటనాస్థలంలో లభ్యమయ్యే ఆధారాలు, ఇతర పరిస్థితులను సమగ్రంగా పరిశీలించాలని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. "తౌషిక్‌ది ఆత్మహత్యా..? లేక మరేదైనా జరిగిందా..? ఘటనాస్థలంలోని ప్రతి అనుమానానికి సమాధానం రావాలి" అని ఆయన పేర్కొన్నారు. మృతికి సంబంధించిన వాస్తవాలు





అధికారిక దర్యాప్తులోనే నిర్ధారణ కావాల్సి ఉన్నందున, అన్ని కోణాల్లో నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ఈ ఘటనపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.

# పోలవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛత హి సేవా

**ఎంపీడీవో జి. మణికుమారి**

పోలవరం మీ వార్త సెప్టెంబర్ 21 పోలవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో జి. మణికుమారి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. కార్యాలయ పరిసరాలను శుభ్రం చేసి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.
ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను తమ బాధ్యతగా భావించాలని ఎంపీడీవో సూచించారు.
పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచించారు.
పరిశుభ్రమైన పరిసరాలతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు.
కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు.
స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంపీడీవో జి. మణికుమారి కోరారు.



# ఎండోమెంట్స్ ఆధ్వర్యంలోని ఆలయాల్లో భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి.

**కలెక్టర్‌కు వి హెచ్ పి వినతి**

**కృష్ణా జిల్లా, సెప్టెంబర్ 21(మీ వార్త ప్రతినిధి)**
ఎండోమెంట్స్ ఆధ్వర్యంలోని ఆలయాల్లో భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి.
ఎండోమెంట్స్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆలయాల్లో భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది.వి హెచ్ పి ప్రతినిధులు శ్రీ ప్రశాంజనేయులు, శ్రీ సుభాషిణి, శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, శ్రీ దూళిపాళ రాము, శ్రీ నిమ్మగడ్డ శ్రీధర్ తదితరులు కలెక్టర్‌ను కలిసి ఆలయాల్లో భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.భక్తులకు కనీససదుపాయాలు,జిల్లాలోని అనేక పురాతన, చారిత్రక మరియు ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన ఆలయాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్నారని వి హెచ్ పి ప్రతినిధులు తెలిపారు. అయితే కొన్ని ఆలయాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్యం, విద్యుత్, కూర్చునే సదుపాయాలు, షెడ్లు, క్యూ లైన్లు, పార్కింగ్ వంటి ప్రాథమిక సౌకర్యాలు తగిన స్థాయిలో లేవని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు మరియు దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కోరారు.ఆలయ ఆదాయం, ఆస్తుల పరిరక్షణ,ఆలయాలకు వచ్చే కానుకలు, విరాళాలు మరియు ఇతర ఆదాయంలో తగిన భాగాన్ని ఆలయ నిర్వహణ, పారిశుధ్యం మరియు భక్తుల సౌకర్యాల అభివృద్ధికి వినియోగించాలని వి హెచ్ పి సూచించింది.అదేవిధంగా ఆలయ భూములు, భవనాలు




మరియు ఇతర ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఆస్తులు, లీజులు మరియు ఆదాయ వివరాల్లో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరింది.ఆలయాల వారీగా సమీక్ష,ప్రతి ఆలయంలోని మౌలిక సదుపాయాలపై ప్రత్యేక సర్వే నిర్వహించి, ఆలయం వారీగా అవసరమైన పనుల జాబితాను రూపొందించాలని వి హెచ్ పి కోరింది. భక్తుల రద్దీ, ఆలయ ప్రాధాన్యత, ఆదాయం మరియు ప్రస్తుత సదుపాయాల పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టాలని సూచించింది.ప్రతి ఎండోమెంట్స్ ఆలయానికి కనీస మౌలిక సదుపాయాల ప్రమాణాలను నిర్దేశించి, వాటి అమలును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేసింది.సమస్య పరిష్కారం అయ్యే వరకు వి హెచ్ పి పర్యవేక్షణ ఈ సందర్భంగా వి హెచ్ పి కృష్ణా జిల్లా అధ్యక్షుడు డా. బూరగడ్డ శ్రీనాథ్ మాట్లాడుతూ, ఎండోమెంట్స్ ఆలయాల్లో భక్తుల సౌకర్యాల కోసం జిల్లా వి హెచ్ పి ఈ అంశాన్ని నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు. "కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించడంతో ఈ కార్యక్రమం ముగిసిపోదు. ఇది ఒక్కరోజు కార్యక్రమం కాదు, ఒక్క ఎపిసోడ్ కూడా కాదు. భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించే వరకు సంబంధిత ప్రభుత్వ శాఖలు, స్థానిక అధికారుల దృష్టికి సమస్యలను తీసుకువెళ్లడం, అవసరమైన చోట ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకురావడం కొనసాగిస్తాం. ఆశించిన ఫలితం వచ్చే వరకు వి హెచ్ పి ఈ అంశాన్ని అనుసరిస్తుంది" అని డా. శ్రీనాథ్ స్పష్టం చేశారు.ఆలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలు మాత్రమే కాకుండా ప్రజల విశ్వాసం, సంస్కృతి మరియు సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్న ఆయన, ఆలయాలకు వచ్చే భక్తులకు గౌరవప్రదమైన, పరిశుభ్రమైన మరియు సురక్షితమైన వాతావరణం కల్పించడం సంబంధిత వ్యవస్థల బాధ్యత అని అన్నారు.వి హెచ్ పి ప్రతినిధుల వినతిని కలెక్టర్ సానుకూలంగా స్వీకరించి, ఆలయాల్లో భక్తుల సౌకర్యాల మెరుగుదలకు సంబంధించిన అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు ప్రతినిధులు వెల్లడించారు.

## నీట్ లో ర్యాంక్ సాధించిన విద్యార్థి సాయి కార్తీక్ కు అభినందన

**రూ 10వేలు నగదు ప్రోత్సాహం**
**అందించిన తపస్ విద్యా సంస్థ**
**కాపు సంక్షేమసంస్థ**
**కె 9ఆధ్వర్యంలో సన్మానం**

**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 21( మీ వార్త ప్రతినిధి )** పట్టణానికి చెందిన విద్యార్థి కొట్టి వెంకటేష్ మెడిసిన్ లో గొప్ప ర్యాంక్ సాధించడం గర్వకారణం మని మెడిసిన్ కంప్లీట్ చేసి డాక్టర్ గా వెనుక బడ్డ మన ప్రాంతంలో వైద్య సేవలు అందించాలని తపస్ విద్యా సంస్థలఅధినేత, కే 9 గౌరవ అధ్యక్షుడు దాకారపు కృష్ణ కోరారు. నీట్ లో ర్యాంక్ సాధించిన కొట్టే వెంకట్ సాయి కార్తీక్ ను సోమవారం కె9 కాపు సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలోజరిగిన సమావేశం లో అభినందిస్తూ తపస్ విద్యాసంస్థ సౌజన్యం తో రూ 10వేలు నగదు ప్రోత్సాహం అందజేశారు. ఇక్కడి శివ శంకర్ హాస్పిటల్లో నిర్వహించిన కార్యక్రమానికి కె 9అధ్యక్షుడు శీలం కృష్ణం రాజు అధ్యక్షత వహించగా కార్యదర్శి పి మోహన్ నిర్వాహకుడి గా వున్నారు. ముఖ్య అతిధి దాకారపు కృష్ణ మాట్లాడుతూ ప్రతిభను ప్రోత్సహించాలని కె 9 ఇటువంటి సేవా సంక్షేమ కార్యక్రమాలు మరిన్ని చెయ్యాలని అభినందనలు



తెలిపారు.అధ్యక్షుడు కృష్ణంరాజు మాట్లాడుతూ ఇంటర్ అవ్వగానే సాయి కార్తీక్ కు నీట్ ర్యాంక్ రాలేదని కోచింగ్ తీసుకుని పట్టుదలతో మరల ఆల్ ఇండియా ర్యాంక్ 2744 స్టేట్ ర్యాంక్ 120 సాధించినందుకు చాలా సంతోషమని పేర్కొన్నారు. ఇది మన ప్రాంతానికి గర్వకారణంఅన్నారు. కార్యక్రమంలో కె9ట్రెజరర్ గణిత ఆనంద ప్రసాద్, సహాయ కార్యదర్శి మణికే సత్యనారాయణ, కే9 వ్యవస్థాపకసభ్యుడు పారేపల్లి నరేష్, వివిధ విభాగాల అధ్యక్షులు డాక్టర్ దుట్టా శివశంకర్, అప్పన కుమార్,శీలం సతీష్ ఆకుల ఏసు బాబు, పారిజాతర డైరెక్టర్ కొప్పుల సురేంద్ర తపస్ విద్యాసంస్థలు కరస్పాండెంట్ బి సురేష్ లెక్చరర్ గురుజు భక్త హనుమాన్ మాజీ జడ్పిటిసి శీలం రామచంద్రరావు, పారేపల్లి పవన్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

## 2వ ఇంటర్ స్టేట్ కరాటే టోర్నమెంట్‌లో ముమ్మిడివరం పవర్‌కిక్ విద్యార్థుల ప్రతిభ




**ముమ్మిడివరం సెప్టెంబర్ 21 మీవార్త** ప్రతినిధి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని ఢిల్లీ ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్‌లో సెప్టెంబర్ 20న నిర్వహించిన 2వ ఇంటర్ స్టేట్ ఇన్విటేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్--2026లో ముమ్మిడివరం పవర్‌కిక్ కరాటే విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. అండర్-9 కేటగిరీ కాటా విభాగంలో నాగులాపల్లి లలిత బంగారు పతకం సాధించగా,దడాల నాన్సీ, మోకా దర్శిని రజత పతకాలు సాధించారు. అలాగే అండర్-14 కేటగిరీ ఫైట్ విభాగంలో వేదరాజు పూజిత అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ ఎం.ఎం. హైదర్ అలీ,షిహాన్ పెనుమత్స చంటి,చిక్కాల పనసయ్య విజేతలకు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

## ముండ్లమూరులో అభివృద్ధికి మరో అడుగు

**4.14 కోట్లతో బట్లపల్లి, నూజిళ్లపల్లి, మారెళ్ల రహదారి పనులకు శ్రీకారం**





**ముండ్లమూరు : సెప్టెంబర్ 22 (మీ వార్త జిల్లా ప్రతినిధి)** మండలంలో రహదారి మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. బట్లపల్లి, నూజిళ్లపల్లి, మారెళ్ల రహదారి నిర్మాణానికి రూ.4.14 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన పనులకు దర్శి టీడీపీ ఇన్‌చార్జ్ డా.గొట్టిపాటి లక్ష్మి, టీడీపీ యువ నాయకులు డా.కడియాల లలిత్ సాగర్, అధికారులు, స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.

**రూ.10 కోట్లకు పైగా రహదారి పనులు**
ఈ సందర్భంగా డా.గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ.. ముండ్లమూరు మండలంలో ఇప్పటికే రూ.10 కోట్లకు పైగా విలువైన రహదారి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధితో ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు, విద్యార్థులు, రైతులు, వ్యాపారులు, ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు, తాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

**ప్రజల మధ్యే ఉంటానని హామీ**
ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నిరంతరం ప్రజల మధ్యే ఉంటానని డా. లక్ష్మి పేర్కొన్నారు. ప్రజల్లో ఒకరిగా, వారి ఇంటి ఆడబిడ్డగా ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం నిరంతరం పనిచేస్తానని చెప్పారు.

**అభివృద్ధే లక్ష్యం**
"ప్రజల అభిమానం నా బలం.. దర్శి అభివృద్ధే నా సంకల్పం" అని డా.గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. రహదారి పనుల ప్రారంభ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సీపీ నుంచి జనసేనలోకి భారీ చేరికలు



**పి.గన్నవరం సెప్టెంబర్ 21(మీవార్త విలేఖరి ):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలం ముంగండపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని గాజులగుంట వద్ద మాజీ సర్పంచ్ మట్టపర్తి సత్యనారాయణ, ఉందుర్తి ఏసుబాబు ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సీపీకి చెందిన పలువురు ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ వారికి జనసేన పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ, కులాలను కలిపే ఆలోచనతో జనసేన పార్టీ ఆవిర్భవించిందని అన్నారు. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, ఆలోచనలు నచ్చి తాను జనసేన పార్టీలో చేరానని, ప్రజల సహకారంతో శాసనసభ్యుడిగా వారి ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించిన నాటి నుంచి ఎన్నో అవమానాలు, సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ వాటిని లెక్కచేయకుండా ప్రజల తరఫున, ముఖ్యంగా పేదల తరఫున ప్రశ్నించే గొంతుకగా నిలిచారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలకు వెళ్లి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు.ఈరోజు ప్రత్యేకంగా ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో జనసేన పార్టీలో చేరడం సంతోషకరమని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. మాజీ సర్పంచ్ మట్టపర్తి సత్యనారాయణ, ఉందుర్తి ఏసుబాబు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరగడం ఆనందంగా ఉందన్నారు.జనసేన పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ కలిసి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్ పాఠశాలను అప్ గ్రేడ్ చేయాలి -అంబేద్కర్ యువజన సంఘం

**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 21 ( మీ వార్త ప్రతినిధి ):**
మున్సిపాలిటీ పరిధి బాలాజీ నగర్ ఎంపీపీ పాఠశాలను, యూపీ స్కూల్ లేదా జడ్పీహెచ్ పాఠశాలగా అప్ గ్రేడ్ చేయాలని దానియే నగర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం డాంగేనగర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సచివాలయం అధికారులకు బాలాజీ నగర్ పాఠశాలను అప్గ్రేడ్ చేయాలని కోరుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకులు అమృతల రంగా, గౌరవ అధ్యక్షులు నేలపోలు ప్రభాకర్ రావులు మాట్లాడుతూ బాలాజీ నగర్ ఎంపీపీ పాఠశాలలో పరిసర ప్రాంతాలకు చెందిన పేద విద్యార్థులు సుమారు 80 మంది చదువు కంటున్నారని తెలిపారు. వీరంతా ఐదవ తరగతి పూర్తయిన తర్వాత దూర ప్రాంతంలో ఉన్న ఉన్నత పాఠశాలకు పంపాలంటే తల్లిదండ్రులు వెనుకాడుతున్నారని తెలిపారు. రాష్ట్ర రహదారిని దాటుకుని విద్యార్థులు బడికి వెళ్లడం పై తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ రహదారిలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరగటం వల్ల తమ పిల్లలను ఉన్నత చదువులు కొరకు దూర ప్రాంతానికి పంపేందుకు ఇష్టపడటం లేదని తెలిపారు. ఇటువంటి పరిస్థితులలో బాలాజీనగర్ ఎంపీపీ పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ చేస్తే పేద విద్యార్థులు చదువుకు దూరం కాకుండా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. దీనిపై విద్య శాఖ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి



బాలాజీ నగర్ ఎంపీపీ పాఠశాలను యూపీ స్కూల్ లేదా జడ్పీహెచ్ స్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలని కోరారు.

# వెలిగొండ నిర్వాసితుల ఆందోళన..

**పునరావాసంపై పెరుగుతున్న అసంతృప్తి**

**ఆర్అండ్ఆర్ ప్యాకేజీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్**

**కలెక్టరేట్ ఎదుట వంటావార్పునకు యత్నం.. అడ్డుకున్న పోలీసులు**

**ప్రధాన గేటు ముందు బైఠాయించిన నిర్వాసితులు**

**ఇళ్ల స్థలాలు, పరిహారం, మౌలిక వసతులు పూర్తేయాలని డిమాండ్**

**మార్కాపురం : సెప్టెంబర్ 22 (మీ వార్త జిల్లా ప్రతినిధి)**
వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంతో అభివృద్ధి, సాగునీటి ప్రయోజనాలు అందుబాటులోకి వస్తున్న వేళ.. మరోవైపు ప్రాజెక్టు కోసం భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితుల పునరావాస సమస్యలు మాత్రం పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదన్న అసంతృప్తి మరోసారి వెలుగులోకి వచ్చింది. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, ఇళ్ల స్థలాలు, పరిహారం, పునరావాస కాలనీల్లో మౌలిక వసతులు వంటి డిమాండ్లతో నిర్వాసితులు సోమవారం మార్కాపురం కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగారు. సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనలో భాగంగా వంటావార్పు కార్యక్రమం చేపట్టేందుకు నిర్వాసితులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అనంతరం నిర్వాసితులు అక్కడే బైఠాయించి తమ డిమాండ్లను నినదిస్తూ నిరసన తెలిపారు.

**ప్యాకేజీపై ఇంకా ఎందుకు జాప్యం?**

**వెలిగొండ నిర్వాసితుల ప్రధాన డిమాండ్**

ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలుపైనే కేంద్రీకృతమైంది. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్యాకేజీ అందించాలని, గెజిట్ జాబితాలో పేర్లు మిస్ అయిన కుటుంబాల సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. ఇటీవల కూడా నిర్వాసితులు ఇదే అంశంపై కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించినట్లు వార్తలు వెలువడ్డాయి. అంతేకాకుండా 2019--2026 మధ్య 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువతీ యువకులకు కూడా ఆర్అండ్ఆర్ ప్రయోజనాలు కల్పించాలన్న డిమాండ్ వినిపిస్తోంది. అర్హుల జాబితా, ప్యాకేజీ అర్హత, పరిహారం వంటి అంశాల్లో స్పష్టత లేకపోవడం నిర్వాసితుల్లో అసంతృప్తికి కారణంగా కనిపిస్తోంది.




**పట్టాలు ఇచ్చినా.. సమస్యలు పూర్తయ్యాయా?**

జిల్లా యంత్రాంగం ఇప్పటికే పునరావాస చర్యల్లో భాగంగా కొన్ని కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసింది. ఆగస్టు 26న గొట్టిపడియ, అక్కచెరువు గ్రామాలకు చెందిన 468 మందికి పునరావాస కాలనీల్లో ప్లాట్లు పంపిణీ చేసినట్లు నివేదికలు పేర్కొన్నాయి. మిగిలిన గ్రామాల వారికి కూడా పట్టాలు అందిస్తామని అప్పట్లో అధికారులు తెలిపారు. అయితే పట్టాల పంపిణీ ఒక్కటే పునరావాసం పూర్తయిందనే అర్థం కాదని నిర్వాసితుల తాజా ఆందోళన స్పష్టం చేస్తోంది. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పరిహారం, అర్హులందరికీ ప్యాకేజీ, ఉపాధి కోల్పోయిన కుటుంబాల భవిష్యత్తు వంటి అంశాలు కూడా సమాంతరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ఇటీవల కూడా పత్రాలు సమర్పించినప్పటికీ మళ్లీ మళ్లీ ధ్రువపత్రాలు అడుగుతూ కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారంటూ కొందరు నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి.

**ఒకవైపు ప్రాజెక్టు.. మరోవైపు నిర్వాసితుల జీవన ప్రశ్న**

వెలిగొండ ప్రాజెక్టులోకి కృష్ణా జలాలు చేరుతున్న నేపథ్యంలో ప్రాజెక్టు ప్రయోజనాలపై ఉత్సాహం నెలకొంది. సెప్టెంబర్ 17న వెలిగొండ ఫీడర్ కెనాల్‌కు కృష్ణా జలాలు చేరినట్లు నివేదికలు పేర్కొన్నాయి. సెప్టెంబర్ 20న కలెక్టర్ విజయ సునీత ప్రాజెక్టును పరిశీలించి నల్లమలసాగర్‌లో నీటి నిల్వల పరిస్థితిని సమీక్షించారు. అయితే ప్రాజెక్టు లక్ష్యం నెరవేరుతున్న సమయంలో ఆ ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితుల పునరావాసం కూడా అదే స్థాయిలో వేగంగా, పారదర్శకంగా పూర్తవ్వాలన్న డిమాండ్ బలపడుతోంది. అభివృద్ధి ఫలితాలు అందరికీ చేరాలంటే నిర్వాసిత కుటుంబాలకు భద్రమైన జీవన పరిస్థితులు కల్పించడం కీలక అంశంగా మారింది.

**అధికార యంత్రాంగం ముందున్న సవాలు**

ప్రస్తుత ఆందోళనను కేవలం ఒకరోజు నిరసనగా కాకుండా, పునరావాస ప్రక్రియలో మిగిలిన సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన సంకేతంగా చూడాల్సి ఉంది. అర్హులైన కుటుంబాల తుది జాబితా, పెండింగ్ ఆర్అండ్ఆర్ ప్యాకేజీలు, ఇళ్ల పట్టాలు, పరిహారం, కాలనీల్లో తాగునీరు, రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతులపై స్పష్టమైన కార్యాచరణ, గడువుతో కూడిన ప్రకటన చేస్తే నిర్వాసితుల్లో నెలకొన్న అనిశ్చితి తగ్గే అవకాశం ఉంది. ప్రభుత్వం ఒకవైపు వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నీటిని అందుబాటులోకి తెస్తున్న తరుణంలో.. మరోవైపు నిర్వాసితులు మాత్రం తమ పునరావాస హక్కుల కోసం కలెక్టరేట్ గేటు ముందు బైఠాయించాల్సిన పరిస్థితి రావడం చర్చనీయాంశంగా మారింది. ప్రాజెక్టు విజయాన్ని కేవలం నీటి విడుదలతో కాకుండా.. నిర్వాసిత కుటుంబాల పునరావాసం పూర్తయినప్పుడే సంపూర్ణ విజయంగా చూడాలన్న అభిప్రాయం ఈ ఆందోళన ద్వారా ముందుకు వస్తోంది.

# భక్తి,సేవ,ఆధ్యాత్మిక వైభవం .

**వీర మోహన్ రెడ్డి నేతృత్వంలో భక్తులకు మహా అన్నసంతర్పణ.**

**కోదండ రామస్వామి ఆలయంలో ఘనంగా మహా అన్నదానం.**

**ఎనిమిది రోజుల ప్రత్యేక పూజలకు ఘన ముగింపు.**

**పోటెత్తిన భక్తులు,కిట కిటలాడిన ఆలయ ప్రాంగణం.**



**తల్లాడ మీ వార్త ప్రతినిధి.21.9.2026**
భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఎనిమిది రోజుల ప్రత్యేక పూజలకు నారాయణపురం శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో మహా అన్నదానంతో ఘనంగా ముగింపు పలికారు.తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం కోదండ రామస్వామి యూత్ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో స్వామివారి నామస్మరణలు, ప్రత్యేక పూజల మధ్య భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు.పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.దీంతో ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో నిండిపోయాయి.ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని పట్టణ ప్రముఖులు,తల్లాడ సొసైటీ మాజీ చైర్మన్ రెడ్డెం వీర మోహన్ రెడ్డి,తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు,ఆ గ్రామ ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు (జీవీఆర్),మండల మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ ఈసూబ్ తదితరులు ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహిళలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఎనిమిది రోజులుగా ఆధ్యాత్మిక సందడి నెలకొందని వారు ఈ సందర్భంగా తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో ఎనిమిది రోజుల పాటు ప్రత్యేక పూజలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉత్సవాల చివరి రోజున భక్తులకు మహా అన్నదానం ఏర్పాటు చేయడంతో కార్యక్రమం మరింత వైభవంగా జరిగింది.అన్నదానం మహాదానం అనే స్ఫూర్తితో భక్తులకు అన్నప్రసాదాన్ని అందించడం ద్వారా నిర్వాహకులు సేవాభావాన్ని చాటుకున్నారు. ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో భక్తులు, యువత భాగస్వామ్యం కావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ మహాకార్యానికి ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యుల ప్రత్యేక సహకారం మరువలేనిదని వారు అభిప్రాయపడ్డారు.



ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు రెడ్డెం నారాయణరెడ్డి, రెడ్డెం గోవర్ధన్ రెడ్డి, రెడ్డెం సతీష్ రెడ్డి, కమిటీ సభ్యులు వేమిరెడ్డి కృష్ణారెడ్డి, వేమిరెడ్డి నాగిరెడ్డి, రెడ్డెం రామకృష్ణారెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, వేమిరెడ్డి వెంకట రామిరెడ్డి (రాయుడు) పాల్గొన్నారు.గణేష్ యువజన కమిటీ సభ్యులు వేమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అర్చకులు పరాంకుష విఖానాచార్యులు, రాజశేఖర్ రెడ్డి,శీలం వెంకటరెడ్డి,వేమిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తిశ్రద్ధలు, సేవాభావం, ఆధ్యాత్మిక చింతనల నడుమ సాగిన నారాయణపురం కోదండ రామస్వామి ఆలయ ఉత్సవాలు భక్త పారవశ్యం, కుటుంబాలకు ఆశీర్వాదంతో చివరి రోజు మహా అన్నదాన సేవ కార్యక్రమంతో ఘనంగా ముగిశాయి.

# ఎన్టీఆర్ భరోసాకు భారీ స్పందన

కొత్త పింఛన్ల కోసం 1,215 మంది దరఖాస్తులు
పోలవరం మీ వార్త సెప్టెంబర్ 21 పోలవరం ఎన్టీఆర్ భరోసా కొత్త పింఛన్ల కోసం పోలవరం మండలంలో భారీగా దరఖాస్తులు అందాయి.
మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి మొత్తం 1,215 మంది కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు.కొత్త పింఛన్ల మంజూరుకు ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ చేపట్టింది. దీంతో అర్హత ఉన్న పలువురు లబ్ధిదారులు దరఖాస్తులు సమర్పించారు. వివిధ కేటగిరీలకు చెందిన దరఖాస్తులు అధికారులకు అందినట్లు తెలిపారు. దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించనున్నట్లు ఎంపీడీవో జి. మణికుమారి తెలిపారు. అర్హత కలిగిన వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు పింఛన్లు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను అధికారులు చేపట్టనున్నారు. కొత్త పింఛన్లపై ప్రజల్లో మంచి స్పందన కనిపించిందని అధికారులు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు.

# కానూరు పంచాయతీ లోసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**కృష్ణ జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో**



**మచిలీపట్నం సెప్టెంబర్ 21(మీ వార్త ప్రతినిధి)** కానూరు పంచాయతీ లోని పెద్ద కానూరు గ్రామంలోని సోమవారం కృష్ణ జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పీత ఏడుకొండలు కుటుంబానికి మొత్తం 61,550/- వేల రూపాయలు మరియు బొమ్మిడి నాగేశ్వరమ్మ కు 51,942/వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను హాస్పిటల్ వైద్య ఖర్చుల నిమిత్తం,అందచేశారు.అనారోగ్యంతో బాధ పడుతున్న పేద కుటుంబానికి మన గౌరవ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ చెక్ ను ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు,డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా అనేది పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించే ఒక ప్రభుత్వ పథకం. ఇది ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల ద్వారా పెద్ద జబ్బులకు ఎలాంటి ఖర్చు లేకుండా నగదు రహిత వైద్య సేవలను ఇస్తుంది.ఆపద సమయంలో ప్రతి పేద కుటుంబానికి ఈ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వర ప్రసాద్, వి ఆర్ ఓ సుబ్బయ్య దాస్ ,పీత రాము, బొమ్మిడి ఏడుకొండలు, గోకపై విజయ్,పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టిసీమ ఫెర్రీ రేవులో ఘనంగా గణపతి నిమజ్జనం

**పోలవరం ఎస్ ఐ పి అప్పారావు**



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 21** పోలవరం మండలంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏడో రోజు ఆదివారం గణపతి విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి గణపతి విగ్రహాలను భారీ ఊరేగింపుగా పట్టిసీమ ఫెర్రీ రేవుకు తరలించారు. ట్రాక్టర్లపై విగ్రహాలను ఏర్పాటు చేసి తీన్మార్ వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు కోలాటాలు, నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. గణపతి నామస్మరణలతో పట్టిసీమ ప్రాంతం సందడిగా మారింది. అనంతరం పట్టిసీమ ఫెర్రీ రేవులో విగ్రహాలను నిమజ్జనం చేశారు. పోలీసులు, రెవెన్యూ, పంచాయతీ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా చర్యలు చేపట్టారు. పది మంది గజ ఈతగాళ్లు నాటు పడవలపై అందుబాటులో ఉండి నిమజ్జన కార్యక్రమంలో సేవలందించారు. అధికారుల పర్యవేక్షణలో గణపతి నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

# పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి -- వైసీపీ నేత రమణారావు



అమలాపురం: డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం ఉపాధ్యక్షునిగా ఎన్నికైన నాగవరపు పరశురాముడును అమలాపురంలోని వారి స్వగృహంలో ఆదివారం అమలాపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంచే రమణారావు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి, అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని నాగవరపు పరశురాముడికి సూచించారు. దివ్యాంగుల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకువెళ్లి, వారి సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని ఆకాంక్షించారు. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా ముందుకు సాగుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నక్క సంపత్ కుమార్, పందిరి సుబ్బరాజు, పరమట రాజశేఖర్, నేరేడుమెల్లి శ్రీనివాసరావు, ఎం. వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం : మార్కాపురం జిల్లా ఎస్పీ

"వి.హర్షవర్ధన్ రాజు" ఐపీఎస్

ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, తక్షణ పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు

ప్రజలకు పోలీసు శాఖ మరింత చేరువ కావాలనే లక్ష్యంతో పామూరులో ప్రత్యేక 'మీకోసం' కార్యక్రమం

పామూరులో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంకు 41 ఫిర్యాదులు

**పామూరు : సెప్టెంబర్ 22 (మీ వార్త జిల్లా ప్రతినిధి)** ప్రజా ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించడం, పోలీస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం లక్ష్యంగా జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు సోమవారం పామూరు సర్కిల్ కార్యాలయ ప్రాంగణంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం)' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పామూరు పట్టణం మరియు చుట్టూ పక్కల ప్రాంతాల నుంచి వివిధ సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను ఎస్పీ స్వీకరించి, తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడిన ఎస్పీ వారి సమస్యల పూర్వాపరాలను సమగ్రంగా తెలుసుకుని, వాటిని చట్టపరంగా పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అనంతరం ఆయా ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో 'మీ కోసం' కార్యక్రమానికి అందిన ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన న్యాయం అందించాలన్నారు. పిర్యాదులపై తీసుకున్న చర్యలపై కూడా నివేదిక అందించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు పోలీసు వ్యవస్థను ప్రజలకు మమేకం చేయడంలో భాగంగా ఈ ప్రత్యేక మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, పామూరు పట్టణం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ముఖ్యంగా మహిళలు, వృద్ధులు వారి సమస్యల పరిష్కారం కోసం మీకోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారన్నారు. ప్రతి సోమవారం ప్రత్యామ్నాయంగా అన్ని సబ్ డివిజన్‌ల పరిధిలో 'మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, అదే విధంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో కూడా యథావిధిగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. మీకోసం ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిచ్చి పూర్తి స్థాయి విచారణ జరిపి సత్వర న్యాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ ప్రత్యేక మీకోసం




కార్యక్రమంలో కుటుంబ కలహాలు, చీటింగ్, భర్త, అత్తారింటి వేదింపులు, భూ మరియు ఆస్థి వివాదాలు మరియు ఇతర సమస్యలపై పిర్యాదులు అందాయి. అదే విధంగా సోమవారం మార్కాపురం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆదేశాల మేరకు వై.పాలెం సీఐ అజయ్ కుమార్ మరియు అధికారులు నిర్వహించిన మీకోసం కార్యక్రమంకు 36 ఫిర్యాదులు అందినాయి. ఈ కార్యక్రమంలో కనిగిరి ఇంచార్జి డిఎస్పీ పి.శ్రీధర్, పామూరు సీఐ వినోద్ కుమార్, పొదిలి సీఐ రాజేష్ కుమార్, కనిగిరి సీఐ శ్రీనివాసరావు, సమస్యల పరిష్కార వేదిక ఎస్సై యాస్మిన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# లేబర్ అడ్డా తో పనులు సులభతరం బోర్డు చైర్మన్ వలవల బాబ్జీ

**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 21 (మీ వార్త ప్రతినిధి)** లేబర్ అడ్డా నిర్మాణంతో అవసరమైన వారు తమకు కావాల్సిన కార్మికులను యాప్ ద్వారా బుక్ చేసుకోవడంతో నిర్మాణరంగం పనులు సులభతరం కానున్నాయని ఏపీ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) అన్నారు. సోమవారం తాడేపల్లిగూడెం గణేష్ నగర్ లో రూ.26 లక్షలతో నిర్మిస్తున్న లేబర్ అడ్డా పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మిక చైర్మన్ బాబ్జి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా తొలి దశలో 25 లేబర్ అడ్డాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రాల్లో లేబర్ అడ్డాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అయితే తాడేపల్లిగూడెంలో ఎక్కువ మంది కార్మికులు ఉండటంతో ఇక్కడ కూడా మంజూరు చేశారన్నారు. తాపీ, వడ్రంగి, ప్లంబర్, ఎలక్ట్రికల్ కార్మికులంతా ఒక్కచోటకు చేరే ప్రాంతమే లేబర్ అడ్డా అని, దీని నమూనాకు సీఎం చంద్రబాబు రూపకల్పన చేశారని తెలిపారు. తమిళనాడులో ఇప్పటికే 50 లేబర్ అడ్డాలు ఏర్పాటు చేశారని, ఏపీని స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన రాష్ట్రాలు కూడా ఏర్పాటుకు సిద్ధమవుతున్నాయన్నారు. ప్రతి లేబర్ అడ్డాలో కంప్యూటర్ ఆపరేటర్, కోఆర్డినేటర్, ముగ్గురు వాచ్ మెన్, వ్యాన్, డ్రైవర్, స్వీపర్ ఉంటారని, ప్రజల కోసం ప్రత్యేక యాప్ రూపొందించామని చెప్పారు. యాప్ ద్వారా అవసరమైన కార్మికులను బుక్ చేసుకోవచ్చన్నారు. రిజిస్ట్రేషన్, సంక్షేమ పథకాలు, గుర్తింపు కార్డుల నవీకరణ, నైపుణ్య శిక్షణ వంటి సేవలు ఇక్కడే అందుతాయని, రాజమహేంద్రవరం, మంగళగిరిలో లేబర్ అడ్డాలు సిద్ధమయ్యాయని, సీఎం




అపాయింట్ మెంట్ రాగానే 25 అడ్డాలను ఒకేసారి ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారి గోపి కుమార్, ఏపీ టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, కార్పొరేషన్ డైరెక్టర్లు కృష్ణమోహన్, మురళి, టీడీపీ నాయకులు రాంపండు, పాతూరి రాంప్రసాద్ చౌదరి, దాట్ల జగన్నాథరాజు, ముప్పిడి రమేష్, లీల, వాసు, పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులపై గొడ్డలి పార్టీ సైకోలా దాడిని తీవ్రంగా కండిస్తున్నాను.......

పిన్నెంటి రత్తయ్య

**కృత్తివెన్ను సెప్టెంబర్ 21(మీ వార్త ప్రతినిధి)** గొడ్డలి పార్టీ కి ఒత్తాసు పలుకుతూ మెగా డి ఎస్ స్సి పై పెయిడ్ బులుగు మీడియా చేస్తున్న విష ప్రచారం పై విచారణ జరిపి ఉపాధ్యాయ వృత్తిలో గౌరవంగా బ్రతుకుతున్న తమపై నిందలు వేస్తున్న పెయిడ్ ఛానల్స్, పెయిడ్ వెబ్ సైట్ల ను రద్దు చెయ్యాలని విజయవాడలో ప్రశాంతంగా దీక్ష చేస్తున్న డి ఎస్ స్సి పోస్టులు పొందిన వారిపై సోమవారం గొడ్డలి పార్టీ సైకోలు కర్రలు, రాళ్ళు, గాజు సీసాలతో దాడి చెయ్యడం తీవ్రంగా కండిస్తున్నాను అని కృత్తివెన్ను మండల టీడీపీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య అన్నారు. ఈ రోజు ప్రతి ఎలక్ట్రానిక్ మీడియా ఛానల్స్ లో ఉపాధ్యాయులపై గొడ్డలి పార్టీ సైకోలు చేసిన విధ్వంసం, దాడిని వేస్తుంటే ఆ 16 వేల కుటుంబ సభ్యుల బాధను ఏ మాత్రం పట్టించుకోని పక్షి ఛానల్, బులుగు మీడియా మాత్రం గొడ్డలి పార్టీ నాయకులపై పోలీసుల దాడి అంటూ అబద్దాలు ప్రచారం చేస్తూ ఉండటం వాళ్ళ సైకో తనానికి పరాకాష్ట అని పిన్నెంటి రత్తయ్య అన్నారు. అస్సలు ప్రశాంతమైన దిక్ష చేస్తున్న ఉపాధ్యాయ వర్గాల మీదకు రౌడీ సిటర్లను ఎగదోశారు అని మీడియాలో కథనాలు వస్తున్నాయని, అస్సలు రౌడీ సిటర్లకు అక్కడ ఏం పని అని పిన్నెంటి రత్తయ్య ప్రశ్నించారు. తొమ్మిదవ తరగతి చదువుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షల పేపర్స్ లీక్ చేసిన వాడు పార్టీ అధ్యక్షుడుగా ఉన్న గొడ్డలి పార్టీ నుంచి యింతకన్నా ప్రజాస్వామ్యం విలువలు ఏమి ఆశించగలమని, అధికారంలో ఉండగా ఉపాధ్యాయులను వైన్ షాపుల దగ్గర కాపాలా ఉంచిన నాయకుడికి ఇంకా ఉపాధ్యాయుల మీదా పగ తిరలేదా అని కృత్తివెన్ను మండల టీడీపీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య అన్నారు. గొడ్డలి పార్టీ చేసిన ఈ విధ్వంసం పై పూర్తి స్థాయిలో విచారణ జరగాలని, దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని, మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా గొడ్డలి పార్టీ గుండాలకు గట్టి బుద్ధి చెప్పాలని, పలు మీడియా ఛానల్స్ లో వచ్చినట్టు ఈ దాడిలో దేవినేని అవినాష్, జోగి రమేష్ హస్తం




ఉందని తెలిస్తే వాళ్ళను నగర బహిష్కరణ చెయ్యాలని కృత్తివెన్ను మండల టీడీపీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య అన్నారు.......

# పరిశుభ్రతే ఆరోగ్యకర సమాజానికి పునాది: ఎమ్మెల్యే బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 21 (మీ వార్త ప్రతినిధి)** ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పరిశుభ్రతే పునాది అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తాడేపల్లిగూడెం మండలం ఎంపీడీవో వి.చంద్రశేఖరం ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ఆరుళ్ల, కృష్ణాయ పాలెం, మాధవరం, బంగారు గూడెం గ్రామాలకు మంజూరైన గ్రీన్ వెహికల్స్ ను సోమవారం ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు గ్రీన్ వెహికల్స్ కీలక పాత్ర పోషిస్తాయి అన్నారు. ఈ గ్రీన్ వెహికల్స్ తో



గ్రామాల్లో చెత్త సేకరణ మరింత వేగవంతం, క్రమబద్ధం అవుతుందన్నారు. ఇంధన ఖర్చు పగడంతో పాటు నిరంతరం పారిశుద్ధ్య సేవలు అందించేందుకు ఈ గ్రీన్ వెహికల్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ప్రజలు ఇస్తే గ్రామాలు పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రీన్ వెహికల్స్ తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఈతకోట తాతాజీ, జనసేన నాయకులు వర్తనపల్లి కాశి, పుల్లా బాబీ, కట్టు బోయిన కృష్ణ ప్రసాద్, టిడిపి మద్దిపాటి ధర్మేంద్ర, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ రాజా శ్రీనివాస్, బంగారు గూడెం పంచాయతీ కార్యదర్శి దేవా బత్తుల నాగదేవి తదితరులు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప్ అభియాన్‌లో ప్రభుత్వ వైద్య శిబిరాలు

ప్రజల సద్వినియోగం చేసుకోవాలి: గనిశెట్టి

**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, సెప్టెంబర్, 21** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాల్లో భాగంగా అయినవిల్లి మండలం తొత్తరమూడి-2, నేదునూరు పెదపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్య శిబిరాలను బీజేపీ మండల అధ్యక్షులు యనమదల వెంకటరమణ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా షుగర్, బీపీ, క్యాన్సర్ తదితర వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు ఈ వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ శిబిరాల్లో ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, వైద్యుల సూచనలు పాటించాలని ఆయన సూచించారు. వ్యాధులను ముందుగానే గుర్తించడం ద్వారా మెరుగైన వైద్యం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సరెళ్ళ దాసు, పీహెచ్సీ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఎం.ఎల్.హెచ్.పి లు పాల్గొన్నారు



# భౌతిక దాడులకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదు

శాప్ కార్యాలయం వద్ద ఘటనపై డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఆగ్రహం



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 21** శాప్ కార్యాలయం వద్ద చోటుచేసుకున్న ఘటనపై ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి తీవ్రంగా స్పందించారు. శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, అయితే భౌతిక దాడులకు పాల్పడటం సరికాదన్నారు. కష్టపడి ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఉపాధ్యాయులపై దాడులకు పాల్పడటం అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. ప్రజలను రెచ్చగొట్టి ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. టీచర్లను అవమానించేలా, వారి కుటుంబాలను మానసిక క్షోభకు గురిచేసేలా వ్యవహరించడం తగదన్నారు. దాడులకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. భౌతిక దాడులకు పాల్పడే విషయంలో కూటమి ప్రభుత్వం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల భద్రత, గౌరవానికి ప్రభుత్వం అండగా ఉంటుందని కొవ్వాసు జగదీశ్వరి పేర్కొన్నారు.

# నూతన వధువరులు మాధవి - నరేంద్ర లని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తల్లాడ మీ వార్త ప్రతినిధి.21.9.2026** అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొడ్ల కృష్ణయ్య- రమణమ్మ దంపతుల కుమార్తె నూతన వధువు చి. ల. సౌ.మాధవి వివాహం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం గ్రామానికి చెందిన లింగాల కుటుంబరావు- కుమారి దంపతుల కుమారుడు నూతన వరుడు నరేంద్ర తో నేడు అన్నారుగూడెం గ్రామంలో వివాహం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీవెల వెంకటేశ్వరరావు, అన్నారుగూడెం మాజీ వి డి సి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తాళ్ల జోసెఫ్, నాయకులు యల్లంకి వెంకటయ్య, తాళ్ల వెంకట్ వివాహ వేడుక కు హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో గొడ్ల కృష్ణ, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇండ్ల రంగ, సుధ రమేష్, పులి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# 14.50 లక్షల. ఎల్.ఓ.సీలు అందజేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు..



**జీలుగుమిల్లి..( మీ వార్త ప్రతినిధి)** వేలేరుపాడు మండలానికి చెందిన కారం రమణికి రూ.9 లక్షల 46 వేలు, కొయ్యలగూడెం మండలానికి చెందిన పూలపాకుల సురేష్కు రూ.5 లక్షల విలువైన ఎల్.ఓ.సీలను సోమవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తన క్యాంపు కార్యాలయం బర్రింకలపాడులో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ... అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అర్హులైన బాధితులకు ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.
పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మేచినేని సంజయ్, పొడియం భాను, సోదే నాగేంద్ర, సవలం రాధా, పొడపాటి ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు..

# సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తాం

వీఆర్ఏ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ గోపాలకృష్ణ



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 21 (మీ వార్త ప్రతినిధి)** వీఆర్ఏల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని వీఆర్ఏ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ గోపాలకృష్ణ స్పష్టం చేశారు. సోమవారం తాడేపల్లిగూడెం ఆర్డీవో కార్యాలయం వద్ద డివిజన్ స్థాయిలో ఐదు మండలాలకు చెందిన వీఆర్ఏలు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఎం సూర్యారావుకి సంఘం ప్రతినిధులు తమ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన ప్రభుత్వానికి విన్నవిస్తానని తెలిపారు. జిల్లా కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం అప్పగించిన ప్రతీ పనిలోనూ, సంక్షేమ పథకాల అమలులో వీఆర్ఏల పాత్ర ఉందన్నారు. గత ఎనిమిదేళ్లుగా చాలీచాలని జీతాలతో కాలం వెళ్ళదీస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ మాదిరిగా తమకు పే స్కేల్ అమలు చేయాలని, వీఆర్వో పదోన్నతులు కల్పించాలని, నైట్ వాచ్మెన్, డ్రైవర్, అటెండర్ ప్రమోషన్ కోటాను 75 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. అతను రెవెన్యూ కమిషనర్ సిసిఎల్ఏ లలో తమ సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేశామన్నారు. అయితే తమ జీవితాల్లో ఎటువంటి మార్పు లేదన్నారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అప్పటివరకు సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బయ్యే క్రాంతి కుమార్, అత్తిలి, ఇరగవరం, తాడేపల్లిగూడెం, పెంటపాడు, తణుకు మండలాల అధ్యక్ష కార్యదర్శులు దిగమర్తి వెంకన్న, మెరిపే బాలస్వామి, కట్టుంగ కోటేశ్వరరావు, ఖండవల్లి ఆశీర్వాదం, గుమ్మళ్ళ వెంకటేశ్వరరావు, మాగపాటి నర్సయ్య, ఖండవల్లి మధు, తిరుపతి పాటి శ్రీనివాస్, కట్టుంగ పోసి బాబు, టేకి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మీకోసం ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకోవాలి

**జిల్లా ఎస్పీ శ్రీ వి. విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్.,**

**మచిలీపట్నం సెప్టెంబర్ 21(మీ వార్త ప్రతినిధి)** ప్రజలు తమ సమస్యల పరిష్కారం, తమకు జరిగిన అన్యాయంపై న్యాయం కోసం పోలీసులను ఆశ్రయిస్తారని, "మీకోసం" కార్యక్రమంలో అందే ప్రతి ఫిర్యాదును సానుకూలంగా స్వీకరించి, చట్టపరిధిలో సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారం అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ వి. విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్., గారు పోలీస్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన "మీకోసం" కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల ఫిర్యాదులను ఎస్పీ గారు స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువచ్చేలా అధికారులు, సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. ఈరోజు "మీకోసం" కార్యక్రమానికి మొత్తం 56 ఫిర్యాదులు అందాయి. వాటిలో అదనపు కట్నం కోసం వేధింపులు, వ్యవసాయ భూమి ఆక్రమణకు ప్రయత్నం, ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేసినట్లు ఆరోపణలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. అందిన ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి, చట్టపరిధిలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు.

**ఈరోజు అందిన ఫిర్యాదులలో..**

?? వాడగొయ్యి గ్రామానికి చెందిన పద్మ అనే వివాహిత, తన భర్త మరియు అత్తింటి వారు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని, తనకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరుతూ ఫిర్యాదు చేశారు.

తోట్లవల్లూరుకు చెందిన బ్రహ్మాజీ అనే వ్యక్తి, తనకు చెందిన వ్యవసాయ భూమిని తన బంధువులు ఆక్రమించుకుని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, దీనిపై ప్రశ్నించినందుకు తమపై శారీరక దాడికి పాల్పడుతున్నారని, విచారణ జరిపి



న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు.

కూచిపూడికి చెందిన మురళి అనే యువకుడు, తనకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి తన స్నేహితుడు కొంత నగదు తీసుకున్నాడని, సంవత్సరం గడిచినా ఉద్యోగం ఇప్పించకపోగా, డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగినందుకు దుర్భాషలాడుతూ బెదిరిస్తున్నాడని, విచారణ జరిపి న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు.

# నిజాం నవాబు 200 ఏళ్ళలో ఆస్తులు కూడబెడితే కేసీఆర్ కుటుంబం 10 ఏళ్ళలో ఆస్తులు సంపాదించింది

**రంగారెడ్డి :** తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియ చేయాలని మేము ఫామ్ హౌస్ లను పరిశీలిస్తున్నాం. తొమ్మిది జిల్లాల్లో,24 మండలాలు,33 గ్రామ పంచాయతీల్లో 400 ఎకరాలకు పైగా భూములు కేసీఆర్ కుటుంబం ఆధీనంలో ఉన్నాయని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఫామ్ హౌస్ పర్యటనలకు కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు ఎందుకు వెళ్తున్నారని రాజకీయ ఆరోపణలు చేస్తున్నారు. నిజాం నవాబు 200 ఏళ్ళలో ఆస్తులు కూడబెడితే కేసీఆర్ కుటుంబం 10 ఏళ్ళలో ఆస్తులు సంపాదించింది. హరీష్ రావు ఇరిగేషన్ శాఖా మంత్రిగా ఉండి రంగనాయక సాగర్ లో ఫామ్ హౌస్ కట్టారు. అజీజ్ నగర్ లో హరీష్ రావుకు మరో ఫామ్ హౌస్ ఉంది. కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌస్,పెద్ద దొర కేసీఆర్ ఎర్రవెల్లి ఫామ్ హౌస్ చూశామని అన్నారు. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి తన ఫామ్ హౌస్ పక్కన ఉన్న 300 ఎకరాల అసైన్డ్ ల్యాండ్ ను ఎందుకు పంచలేదు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పాల్గొన్న వాళ్ళు తమ ఆస్తుకు కోల్పోయారు. గద్దర్,ప్రొఫెసర్ జయశంకర్,కోదండరాం లాంటి వాళ్ళు తెలంగాణ ఉద్యమంలో ఏం సంపాదించలేదు. తెలంగాణ ఉద్యమంలో 1600 మంది బలిదానాలు చేసుకున్నారు. నయా నవాబ్ కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడు మిక్సాలజిస్ట్ జగదీష్ రెడ్డికి తన నియోజకవర్గంతో సంబంధం లేకుండా శంషాబాద్ లో ఫామ్ హౌస్ ఎలా వచ్చింది. 2009లో జగదీష్ రెడ్డి పోటీ చేసినప్పుడు అఫిడవిట్ లో 12 లక్షల ఆస్తి ఉన్నట్లు చూపించారు. 2014,2018, 2023 ఎన్నికలకు వచ్చే సరికి అంచలంచెలుగా కోట్లలో ఆస్తి పెరిగింది. ఇదే సూర్యాపేటలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా చేసిన ఉప్పల మల్సూర్ కుటుంబం ఇందిరమ్మ ఇల్లుకు అప్లై చేసుకుంది. సర్వే నంబర్ 162,223లో శంషాబాద్ లో సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి 50 ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టారు. అసలు తెలంగాణ ఉద్యమం చేసిన వాళ్ళు ఎక్కడికి పోయారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసిన శ్రీకాంతా చారి తల్లి ఇంకా ఊర్లోనే ఉంటుంది. తెలంగాణ వచ్చిన తర్వాత పదవులు పొంది మిక్సింగ్ చేసేవాళ్ళు బాగు పడ్డారు. రాష్ట్రంలో ఫామ్ హౌస్ కల్చర్ ను బిఆర్ఎస్ తెచ్చింది. కేసీఆర్ ను చూసి హరీష్ రావు ఫామ్ హౌస్ కట్టారు.హరీష్ రావును చూసి కేటీఆర్ ఫామ్ హౌస్ నిర్మించుకున్నారు. కేటీఆర్ ను చూసి జగదీష్ రెడ్డి,పైలెట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ లు కట్టారు. సఫెఖాస్ భూముల్లో నవాబులు విలాసవంతమైన భవనాలు నిర్మించుకునే వాళ్ళు ఇప్పుడు బిఆర్ఎస్ నేతకు అలాగే నిర్మించుకున్నారు. సీఎంగా చేసిన టంగుటూరి ఆంజయ్యకు ఎన్ని ఫామ్ హౌస్ లు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రులుగా చేసిన వాళ్లకు ఎన్ని ఫామ్ హౌస్ లు ఉన్నాయి. తెలంగాణ ఏమైనా కేసీఆర్ కుటుంబం కోసం వచ్చిందా. నిజాం నవాబు 200 ఏళ్ళలో ఆస్తులు కూడబెడితే కేసీఆర్ కుటుంబం 10 ఏళ్ళలో ఆస్తులు సంపాదించిందని అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో శాసనసభ ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య,శాసన మండలి ప్రభుత్వ విప్ లు అద్దంకి దయాకర్,బల్మూరి వెంకట్, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,బత్తుల లక్ష్మారెడ్డి,మందుల సామేల్,వీర్లపల్లి శంకర్,బాలూ నాయక్,నవీన్ యాదవ్,లోక్ సభ సభ్యులు సురేష్ షెట్కార్,రాజ్య సభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్,కార్పొరేషన్ చైర్మన్ చరణ్ కౌశిక్ యాదవ్,రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.



# జనాభా లెక్కల సేకరణ సందర్భంగా కులగణన కచ్చితంగా చేపట్టాలి: ఎంపీ వద్దిరాజు డిమాండ్

కులగణన,బీసీల న్యాయమైన హక్కుల కోసం బీఆర్ఎస్ పార్లమెంటులో పోరాడుతుంది: ఎంపీ వద్దిరాజుదేశ జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీలు,బహుజనులు అనాదిగా అన్ని రంగాలలో తీవ్ర అణచివేతకు గురవుతున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.జనగణన సందర్భంగా కులగణన కూడా చేపడతామని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటించినప్పటికీ, ఆచరణలో మాత్రం ఎటువంటి పురోగతికి నోచుకోకపోవడం శోచనీయమన్నారు.జనాభా లెక్కలతో పాటుగా కులగణన కూడా చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం,బీసీ పొలిటికల్ ఫోరంల ఆధ్వర్యాన సోమవారం అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్ పార్క్ వద్ద వందలాది మంది ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,బీసీలు,బహుజనుల పట్ల అటు కేంద్రంలో,ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అవలంభిస్తున్న వైఖరిని నిశితంగా విమర్శించారు.దేశంలో బీసీలు 60 శాతానికి పైగా ఉన్నారని,ఎస్సీ, ఎస్టీ,ఆదివాసీలు, మైనారిటీలతో కలిపితే బహుజనులు 85-90 శాతంగా ఉన్నారని చెప్పారు.అయితే, జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న బహుజనుల ఓట్లపై ఉన్న శ్రద్ధ రాజ్యాధికారంలో వాళ్లకు సముచిత స్థానం కల్పించడంలో చూపడం లేదని కాంగ్రెస్, బీజేపీలపై ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.ప్రధాని నరేంద్రమోడీ బీసీ అయి ఉండి కూడా బీసీల న్యాయమైన హక్కులను పరిరక్షించడంలో,పరిష్కరించడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు.దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80 ఏళ్లు దాటిన కూడా బీసీల సంక్షేమం,సముద్ధరణకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం తీవ్ర బాధాకరం అని ఎంపీ వద్దిరాజు వ్యాఖ్యానించారు.బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో,విద్యా,ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న,ఏటా బడ్జెట్లో 20వేల కోట్ల చొప్పున కేటాయిస్తామంటూ ఇచ్చిన హామీలను పాలకులు విస్మరించడం విచారకరమన్నారు.చేతిలో రాజ్యాంగ ప్రతిని పట్టుకుతిరిగే రాహుల్ గాంధీ బీసీ రిజర్వేషన్ల పెంపుదల గురించి కనీసం ఆలోచించడం లేదని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.బీసీ రిజర్వేషన్లు పెంచాలంటూ పార్లమెంటులో తాను ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుకు కాంగ్రెస్ నాయకత్వాన ఉన్న ఇండియా కూటమి మద్దతివ్వలేదని, అధికారంలో ఉన్న బీజేపీ పట్టించుకోవడం లేదని ఎంపీ రవిచంద్ర ఆవేదన వెలిబుచ్చారు. కులగణన చేపడితే బీసీలు, బహుజనుల జనాభా లెక్కలు,80 ఏళ్లుగా వారికి జరుగుతున్న అన్యాయాలు,వాస్తవాలు బయటపడతాయని పాలకులు భయపడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. జనాభా లెక్కల సేకరణ సందర్భంగా కులగణన చేపట్టేందుకు గాను ప్రత్యేక క్యూఆర్ కోడ్,కాలమ్ పొందుపర్చాలని,బీసీలకు కేంద్రంలో ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలన్న న్యాయమైన డిమాండ్ల సాధనకు తమ పార్టీ బీఆర్ఎస్ పార్లమెంట్ లోపల,బయట తన పోరాటాన్ని కొనసాగిస్తుందని ఎంపీ వద్దిరాజు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి,ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు, పొలిటికల్ ఫోరం చైర్మన్ బాలరాజ్ గౌడ్,సర్పంచుల సంఘం అధ్యక్షుడు యాదయ్య గౌడ్ తదితర ప్రముఖులతో పాటు వందలాది బీసీలు పాల్గొన్నారు.




## కొత్తూరు అంగన్వాడి కేంద్రంలో పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన.





**అనంతగిరి,సెప్టెంబర్ 21 ( మీ వార్త )** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ సెక్టర్ అంగన్వాడి కేంద్రంలో సోమవారం పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సెక్టర్ సూపర్వైజర్ కృష్ణవేణి,మరియు అంగన్వాడి కార్యకర్త ఉష,నేతృత్వంలో గర్భిణీలు బాలింతలకు పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని చిన్నారుల శారీరక మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని వరించారు,గర్భిణీలు,బాలింతలు, పోషక విలువలున్న ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.పోషణ మాస కార్యక్రమాన్ని సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం అంగన్వాడీ ఆయా ఆశ వర్కర్ గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా మహోత్సవాలకు శ్రీకారం



**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 21 ( మీ వార్త ప్రతినిధి ):** వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం నందు జరగనున్న దసరా మహోత్సవాలకు సంబంధించి సోమవారం రాట ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ తడికిమళ్ల రామతారకం, మహంకాళి రాంబాబు మాతు రాజా , అలాగే ఆర్యవైశ్య పెద్దలు, ప్రముఖులు మరియు భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

దసరా మహోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు, ఆర్యవైశ్య పెద్దలు మరియు భక్తులు సమష్టిగా ఏర్పాట్లు చేస్తున్నారు. అమ్మవారి అనుగ్రహంతో మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించబడాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆలయ కమిటీ మరియు ఉత్సవ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలను సుభిక్షంగా చూడాలి. కసిరెడ్డి మధులత, దాసరి కృష్ణవేణి



**పెంటపాడు సెప్టెంబర్ 21 (మీ వార్త ప్రతినిధి)** నియోజకవర్గ ప్రజలను, నాయకులను, అధికారులను విఘ్నేశ్వర స్వామి సుభిక్షంగా చూడాలని ద్వారక తిరుమల ట్రస్ట్ బోర్డు సభ్యురాలు కసిరెడ్డి మధులత, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి దాసరి కృష్ణవేణి అన్నారు. పెంటపాడులో సింహ యూత్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మధులత, కృష్ణవేణి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రథమ బహుమతిని ప్రసన్న, ద్వితీయ బహుమతిని సంధ్యకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి కృపా కటాక్షాలు సింహ యూత్ పై మెండుగా ఉన్నాయని, స్వామి వారి ఆశీస్సులతో గ్రామం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు భగవంతుడు అండగా ఉన్నాడన్నారు. సీనియర్ పాత్రికేయులు అలమండ వెంకట నరసింహారావు మాట్లాడుతూ దళితవాడలో ఇంత ఘనంగా వినాయక చవితి ఉత్సవాలను 30 ఏళ్లుగా నిర్వహించడానికి గ్రామస్తుల సహకారమే కారణమని, అన్ని పార్టీల నాయకులు సహకరిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింహ యూత్ సభ్యులు బర్రె వంశీ, కొల్లి అంజి, అలమండ రణధీర్ సింహ, మారంపూడి అవినాష్, తారాడి బాలరాజు, పితాని కుమార్, కుందుల సాయి, షేక్ షరీఫ్, మేడపాటి దుర్గారెడ్డి, అలమండ యదు వీర సంగ్రామ సింహ, శశి కుమార్, విజయచంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## వర్మీ కంపోస్ట్ తయారీలో జిల్లాలో 10వ స్థానం సాధించిన అనాతవరం పంచాయతీ



**ముమ్మిడివరం సెప్టెంబర్ 21 మీవార్త ప్రతినిధి** రాష్ట్ర పంచాయతీరాజ్ ఆదేశముల అనుసారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తడి చెత్త- పొడి చెత్త నిర్వహణ మరియు వర్మి కంపోస్ట్ తయారీలో ముమ్మిడివరం మండలంలోని అనాతవరం గ్రామ పంచాయతి జిల్లాలో 10 వ స్థానం సాధించిందని పంచాయతి కార్యదర్శి సి.హెచ్.కె.వి సురేష్ తెలియజేసారు.అందుకు పంచాయతి కార్యదర్శి వారికి అభినందనలు తెలియజేసారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె.యల్.యన్ దీక్షితులు మరియు డిప్యూటి మండల అభివృద్ధి అధికారి పి.యస్.విఆర్ బ్రహ్మానందం మిగిలిన గ్రామ పంచాయతీలు కూడా తడి చెత్త-పొడి చెత్త నిర్వహణలో 100% అభివృద్ధి చేయవలసినదిగా పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.


## ఇంటింటికికార్యక్రమంలో మీ నాయకర్



**నరసాపురం ; సెప్టెంబర్ 21 మీ వార్తా జిల్లా ప్రతినిధి.**సోమవారం నరసాపురం పట్టణం 17,18 వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ 'ఇంటింటికి మీ నాయకర్' కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. ప్రతి గడపకూ వెళ్లి ప్రజల సాధకబాధకాలను స్వయంగా ఆలకించారు. క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం తగదని, పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## తెలుగు వారి గుండె చప్పుడు గురజాడ....

ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల ప్రధాన కార్యదర్శి డా. గోవాడ ప్రశాంతి




**మచిలీపట్నం, సెప్టెంబర్ 21(మీ వార్త ప్రతినిధి)** ఆధునిక తెలుగు సాహిత్యానికి దిక్సూచి గురజాడ అని ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోవాడ ప్రశాంతి అన్నారు. స్థానిక మచిలీపట్నం లో సోమవారం ఉదయం గురజాడ అప్పారావు జయంతిని మానవ హక్కుల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోవాడ ప్రశాంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గురజాడ వారి రచనలను వివరించారు. సామాన్యుడు మాట్లాడే భాషలో సాహిత్యం ఉండాలని చెప్పి ఆ విధంగా అనేక రచనలు చేసి ప్రజల్ని చైతన్యవంతం చేసిన యుగకర్త గోవాడ ప్రశాంతి వ్యాఖ్యానించారు. వారి రచనలు,కన్యాశుల్కం ,దిద్దుబాటు, ముత్యాల సరాలు, పూర్ణమ్మ వంటి ఉత్తమ రచనలు నేటికీ మన మదిలో నిలిచే ఉన్నాయన్నారు .తొలుత గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## తాడేపల్లిగూడెంలో ప్రారంభమైన షటిల్ టోర్నమెంట్



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 21 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం ఎయిర్ స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న షటిల్ టోర్నమెంట్ సోమవారం ప్రారంభమైంది.ఎయిర్ స్ట్రిప్ వాకర్స్ సంఘ అధ్యక్షుడు తరుమళ్ల సూరిబాబు ఈ పోటీలను ప్రారంభించారు. జూనియర్స్, సీనియర్స్ విభాగాలుగా 13 జట్లు ఈ టోర్నీలో తలపడుతున్నాయి. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు బేత్ర శ్రీను, యెలిశెట్టి వాసు, బసివిరెడ్డి సుబాకర్, నార్ని సుధాకర్, రాగిరెడ్డి వరప్రసాద్, మాకా శ్రీనివాస్, కె. నరసింహమూర్తి, వాకర్స్ కార్యదర్శి ప్రత్తి శ్రీనివాస్, కోశాధికారి సారధి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అప్పాజీ పుట్టినరోజు వేడుకలు



**అమలాపురం,మీ వార్త ప్రతినిధి,** సెప్టెంబర్, 21 సీనియర్ జర్నలిస్ట్ చొల్లంగి అప్పాజీ పుట్టినరోజు వేడుకలను అమలాపురం ప్రెస్ క్లబ్ లో సోమవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమలాపురం ప్రెస్ క్లబ్ లో మీడియా మిత్రులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను అప్పాజీ కట్ చేసారు. పాత్రికేయ మిత్రులు పూలమాలలు, శాలువా లతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మీడియా అధ్యక్షులు ఏం డి బషీర్, రాంబాల సత్య నారాయణ, దొమ్మేటి వెంకట్, అబ్బాస్, చొల్లంగి సత్య ప్రసాద్, కడలి సాయి బాబా, విజయ్, కె రాము, చందు, వవాసంశెట్టి శ్రీనివాస్, పోలిశెట్టి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురజాడ జయంతి వేడుకలు...



**గోకవరం, సెప్టెంబర్ 21: ( మీ వార్త విలేఖరి ):** తెలుగు సాహిత్యానికి విశిష్ట సేవలందించిన మహాకవి, సామాజిక సంస్కర్త గురజాడ అప్పారావు జయంతి వేడుకలను, గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు భాష, సాహిత్యం, సామాజిక చైతన్యం కోసం గురజాడ చేసిన కృషిని ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు. సమాజంలో మూఢనమ్మకాలు, అసమానతలను రూపుమాపేందుకు తన రచనల ద్వారా గురజాడ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని పేర్కొన్నారు. దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్” అనే గురజాడ సందేశం నేటికీ ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు. తెలుగు సాహిత్యాన్ని సామాజిక ప్రయోజనాలతో ముడిపెట్టి, ప్రజల సమస్యలను తన రచనల ద్వారా ప్రతిబింబించిన గురజాడ అప్పారావు ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కంబాల శ్రీనివాసరావు సూచనల మేరకు సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు తెలుగు సంస్కృతి, సాహిత్యం, కళలు, మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తూ వారి సేవలను ప్రజలకు గుర్తుచేసేలా కార్యక్రమాలు కొనసాగిస్తామని బీజేపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత అనేది ప్రతి ఒక్కరి జీవన అలవాటుగా మారాలి: పంచాయతీ అధికారి నాగదేవి




తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 18 (మీ వార్త ప్రతినిధి) స్వచ్ఛతా హి సేవా పక్షోత్సవాల్లో భాగంగా కొమ్ముగూడెం హైస్కూల్లో విద్యార్థులకు 4 రకాలుగా చెత్త వేరు చేసే విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి డి. నాగదేవి మాట్లాడుతూ స్వచ్ఛత అనేది ఒక కార్యక్రమం మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి జీవన అలవాటుగా మారాలని అన్నారు. ఇంటి నుంచే తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త, సానిటరీ వ్యర్థాలను నాలుగు రకాలుగా వేరు చేయడం వల్ల పరిశుభ్రతతో పాటు ఆరోగ్యం కూడా కాపాడుకోవచ్చన్నారు. విద్యార్థులు ఈ అలవాటును ఇళ్లలో తల్లిదండ్రులకు కూడా వివరించాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.వి.వి.ఎస్.ఎన్. మూర్తి, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు తాము ఎంచుకొన్న రంగం ఏదైనా సాధించడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి,,

ఎమ్మెల్సీ డాక్టర్ వేపాడ చిరంజీవిరావు,,



**పాయకరావుపేట, మీ వార్తా ప్రతినిధి,,**సెప్టెంబరు 21 : విద్యార్థులు తాము ఎంచుకొన్న రంగం ఏదైనా చిత్తశుద్ధితో సాధించడానికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ప్రభుత్వ విప్, శాసన మండలి సభ్యులు డాక్టర్ వేపాడ చిరంజీవిరావు తెలిపారు. సోమవారం పట్టణంలోని శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్వెసెస్ డిగ్రీ కళాశాలలో జరిగిన “యువత భవితకు భరోసా” కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ చిరంజీవిరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిరంజీవిరావు మాట్లాడుతూ... విద్యార్థులు నిత్య విద్యార్థిగా ఉంటూ ఎల్లప్పుడూ కొత్త విషయాలను నేర్చుకునే ఉత్సుకత కలిగి ఉండాలన్నారు. ఎవ్వరూ పుట్టుకతోనే నాయకులు కారని, నేర్చుకోవడం, శిక్షణ ద్వారా నాయకులుగా తయారవుతారని విద్యార్థి దశలోనే లక్ష్యం, గమ్యం స్పష్టంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు యూనిఫామ్ వేసుకునే ఉద్యోగాల సాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. యువత వారి ఆశయ సాధనకు స్వయం ఉపాధి కూడా ఒక మార్గమని గుర్తించాలన్నారు. స్వయం ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి పరుచుకునే దిశగా విద్యాభ్యాసం ఉండాలని విద్యార్థులకు సూచించారు. విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ... విద్యార్థులే దేశ సంపద, భవిష్యత్తుకు బలమైన పునాదని పేర్కొన్నారు. పిల్లల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత పెంపొందించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో శ్రమించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వెసెస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిలకలపూడి లక్ష్మణరావుపురం లోగణపతిని నవరాత్రులు



**మచిలీపట్నం సెప్టెంబర్ 21(మీ వార్త ప్రతినిధి)** చిలకలపూడి లక్ష్మణరావుపురం లోగణపతిని ప్రతిష్టించి నవరాత్రులు నిర్వహిస్తున్న జోడుగుడుల దేవస్థానం డైరెక్టర్ తోట పవన్ కుమార్, లీలా దుర్గ భవాని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి దీపోత్సవం ఏర్పాటు చేశారు.జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు గణపతిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు తోటపవన్ దంపతులకు కమిటీ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా గడ్డంరాజు మాట్లాడుతూ విఘ్నేశ్వరుడుబ్రహ్మచారిఅని సిద్ధి బుద్ధి అంటే మనం అనుకున్న కార్యాన్ని సిద్ధించుకోవడానికి తెలివితేటలు అంటే బుద్ధిఇచ్చే గణపతిని సిద్ధి బుద్ధి వినాయక అంటారని తెలిపారు. గణపతిని మనం భక్తుతో పూజించినట్లయితే మనం అనుకున్న కార్యం సిద్ధించడానికి కావలసిన మేధోశక్తి అంటే తెలివితేటలు లేక బుద్ధిని విఘ్నేశ్వరుడు ప్రసాదిస్తారని భక్తులకు అత్యంత విశ్వాసమని అన్నారు .శ్రీ లక్ష్మీ గణపతి అంటే గణపతిని భక్తితో పూజించినట్లయితే అష్టలక్ష్ముల అనుగ్రహాన్ని కలిగేలా విఘ్నేశ్వరుడు అనుగ్రహిస్తారని శ్రీ లక్ష్మీ గణపతి అని కొలుస్తారని పేర్కొన్నారు విఘ్నేశ్వరుడు బ్రహ్మచారి అని ఏదైనా కార్యం తలపెట్టేటప్పుడు తొలిగా విఘ్నేశ్వరుని పూజిస్తే ఆటంకాలు లేకుండా అనుకున్న కార్యం నెరవేరేల విగ్నేశ్వరుడు కరుణాకటాక్షాలు లభిస్తాయని భక్తులు అత్యంత విశ్వాసంతో తొలిగా విఘ్నేశ్వరుని పూజిస్తారని తెలిపారు .ఈ కార్యక్రమంలో జోడు గుడిల దేవస్థానం చైర్మన్ దేవనూరు వీరబాబు, జనసేన పార్టీ నాయకులు కందులఫణి,అచ్యుత,విజయలక్ష్మి,రోజా,దరియాబి,సాయి, తదితరులు పాల్గొన్నారు జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు ,గడ్డం రాజు

## తెలుగు వారి గుండె చప్పుడు గురజాడ....



**మచిలీపట్నం, సెప్టెంబర్ 21(మీ వార్త ప్రతినిధి)** ఆధునిక తెలుగు సాహిత్యానికి దిక్సూచి గురజాడ అని సాహితీవేత్త డాక్టర్ బి. ధన్వంతరి ఆచార్య అన్నారు. స్థానిక బుట్టాయిపేట వివేకానంద మందిరంలో సోమవారం ఉదయం గురజాడ అప్పారావు జయంతిని బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గురజాడ వారి రచనలను వివరించారు. సామాన్యుడు మాట్లాడే భాషలో సాహిత్యం ఉండాలని చెప్పి ఆ విధంగా అనేక రచనలు చేసి ప్రజల్ని చైతన్యవంతం చేసిన యుగకర్త గురజాడ అని ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ వ్యాఖ్యానించారు. వారి రచనలు,కన్యాశుల్కం ,దిద్దుబాటు, ముత్యాల సరాలు, పూర్ణమ్మ వంటి ఉత్తమ రచనలు నేటికీ మన మదిలో నిలిచే ఉన్నాయన్నారు. రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి.ఫణి కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ విజయవాడ బ్రాంచ్ మేనేజర్ గొర్తి శ్రీనివాసరావు , బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు మోపర్తి సుబ్రమణ్యం పి ఎస్ ఎస్ ఆర్ శర్మ, కె ఆర్ కె యం, భవిష్య, సింగరాజు గోవర్ధన్, దూళిపాల శ్రీరామచంద్రమూర్తి, ఎం వి.ఎస్ ఆర్ కె మూర్తి, రఘు రైతులు పాల్గొన్నారు.తొలుత గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## రాజేష్ మృతిపై ఎన్ హెచ్ఆర్సీలో పిటిషన్..

**ఈశ్వరమ్మ ఫోన్‌పై విచారణకు డిమాండ్..**

**మృతుడు రాజేష్ మృతి పై సమగ్రమైన విచారణ జరిపించాలి ..**

**ఫోకస్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ...**

**రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శివ కుమార్**

**ఎల్బీనగర్...:** ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన రాజేష్ మృతిపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ఆర్సీ)లో పిటిషన్ దాఖలు చేసినట్లు మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంపల్లి శివకుమార్ తెలిపారు. రాజేష్ మృతిపై స్వయంచాలకంగా కేసు నమోదు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని పిటిషన్‌లో కోరినట్లు వెల్లడించారు.రాజేష్ మృతికి సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు వనస్థలిపురం ఏసీపీ, సంబంధిత సీఐలను కలిసి ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నట్లు శివకుమార్ తెలిపారు.ఇదిలా ఉండగా..

## విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

మౌలానా అబుల్ కలామ్ స్కూల్లో విద్యార్థులకు స్టీల్ కంచాలు, గ్లాసులు అందించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం : సెప్టెంబర్ 21 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అని, భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, విద్యకే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటి చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు.
భీమవరం 19వ వార్డులోని మౌలానా అబుల్ కలామ్ స్కూల్లో సోమవారం దాతల సహకారంతో 145 మంది విద్యార్థులకు స్టీల్ కంచాలు, గ్లాసులు, వాటర్ డ్రమ్ లను ఎమ్మెల్యే అంజిబాబు అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి పిల్లలను చదివిస్తున్నారని, వారు తలదించుకునేలా ఎప్పుడూ ప్రవర్తించవద్దని, తల ఎత్తుకునేలా భవిష్యత్ ను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఆటలు, పాటలు, చదువు ఏదైనా కష్టపడాలని, దేశభక్తి, దైవభక్తి, పెద్దలంటే గౌరవం, సమాజం పట్ల బాధ్యత, మహిళలను గౌరవించడం, ఇవన్నీ ఉంటే మీరు విజేతలవుతారన్నారు. అనంతరం విద్యార్థులకు స్టీల్ కంచాలు, గ్లాసులు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షబీనా బేగం, స్కూల్ ప్రధానోపాధ్యాయులు బాబాజీ సాహెబ్, వబిలిశెట్టి రామకృష్ణ, కారుమూరి సత్యనారాయణ మూర్తి, దాతలు కుమార్ వరప్రసాద్, వైఎస్ఎస్ఆర్ ఆంజనేయులు, నసీమా బేగం కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## మహాకవి గురజాడ అప్పారావు 165వ జయంతి వేడుకలు ఘనంగా నర్సాపురంలో నిర్వహించారు



**నరసాపురం : సెప్టెంబర్ 21 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** నర్సాపురం టిడిపి కార్యాలయంలో తెలుగు సాహిత్యానికి విశిష్ట సేవలందించిన మహాకవి గురజాడ అప్పారావు గారి 165వ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా షరీఫ్ రామరాజు భూపతి నరేష్ మాట్లాడుతూ మహాకవి గురజాడ అప్పారావు జయంతి వేడుక సెప్టెంబర్ 21న పార్టీ కార్యాలయంలో వేడుక నిర్వహించారు ఆయన 1862 సెప్టెంబర్ 21న జన్మించి, 1915 నవంబర్ 30న మరణించారు. గురజాడ గారు “దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్” అనే సందేశం ద్వారా దేశభక్తి, మానవతా విలువలను ప్రజల్లో చాటారని ఎం ఏ షరీఫ్, రామరాజు, భూపతి నరేష్ వ్యాఖ్యానించారు ‘కన్యాశుల్కం’ నాటకం ద్వారా బాల్యవివాహాలు, కన్యాశుల్కం, సామాజిక దురాచారాలను తీవ్రంగా ప్రశ్నించారు.“ముత్యాల సరాలు” వంటి రచనలతో తెలుగు సాహిత్యంలో కొత్త శైలికి మార్గదర్శకులయ్యారు. సాంఘిక సంస్కరణ, మానవతావాదం, వ్యావహారిక భాషకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. నిలిచారని అన్నారు గురజాడ గారి జీవితం, సాహిత్యం నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకం. అని ఎంఏ షరీఫ్, రామరాజు, భూపతి నరేష్ వ్యాఖ్యానించారు.

## ఉచిత కోచింగ్ శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలి

శ్రీవిజేత ఇనిస్టిట్యూట్ వారి ఉచిత శిక్షణ శిబిరం, శ్రీఎలైట్ ఐఏఎస్ అకాడమిను ప్రారంభించి ఎమ్మెల్యే అంజిబాబు




**భీమవరం ; సెప్టెంబర్ 21 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** ఆంధ్రప్రదేశ్ లో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు సిద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులు ఉచిత కోచింగ్ శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటి చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. సోమవారం భీమవరం త్యాగరాజ భవనం ఎదురుగా శ్రీవిజేత ఇనిస్టిట్యూట్ వారి ఉచిత కోచింగ్ శిక్షణ శిబిరాన్ని, శ్రీఎలైట్ ఐఏఎస్ అకాడమిను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఎస్సై, కానిస్టేబుల్స్, గ్రూప్ -1,2, ఆర్ఆర్ బి, ఎస్ఎస్ సి, బ్యాంకుల వంటి కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కోసం ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ శిబిరం నిరుద్యోగ యువతకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్య ఒక్కటే మన తలరాతను మార్చగలదని, భవిష్యత్ లో వెలుగులు తీసుకొచ్చేది విద్య అని, విద్యలో పోటీతత్వం ఎంతో అవసరమని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు ప్రతి అంశంపై పట్టు సాధించాలని, లక్ష్యాన్ని నిర్ధేశించుకుని ఉన్నస్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. శ్రీవిజేత ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ జి రాము, ప్రిన్సిపాల్ పివి రమణ మాట్లాడుతూ డిగ్రీ క్వాలిఫికేషన్ తో 18 ఏళ్ల నుంచి 42 ఏళ్ల వారికి ఎస్సై, కానిస్టేబుల్స్, గ్రూప్ -1,2, ఆర్ఆర్ బి, ఎస్ఎస్ సి, బ్యాంకుల వంటి వాటికి ఉచిత కోచింగ్ శిక్షణ అందిస్తున్నామని అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, వబిలిశెట్టి రామకృష్ణ, వబిలిశెట్టి శ్రీవేంకటేశ్వర్లు, కారుమూరి సత్యనారాయణ మూర్తి, ఆకుల కృష్ణ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు,

## మండల పరిషత్ కార్యాలయంలో గురజాడ అప్పారావు జయంతిని ఘనంగా జరిపారు



**ముమ్మిడివరం సెప్టెంబర్ 21 మీవార్త ప్రతినిధి** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండల పరిషత్ కార్యాలయంలో గురజాడ అప్పారావు జయంతిని మండల పరిషత్ అధ్యక్షులు కొలా గంగాభవాని అధ్యక్షతన ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె.యల్.యన్ దీక్షితులు,మండల పరిపాలనాదికారి యం.యస్.వి శేషగిరి, ఎస్.డబ్ల్యు.ఎస్.జి డిప్యూటి మండల అభివృద్ధి అధికారి శ్రీమతి బి.సుజాత,డిప్యూటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.యస్ వి.ఆర్.బ్రహ్మానందం మరియు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు .

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112